



PRGI NO: TGTEL/25/A5314

# అర్జున్ సమాచారం

www.arjunsamaachaaram.in

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : లింగం రాజయ్య






మంచిర్యాల హైదరాబాద్ రంగారెడ్డి | epaper.arjun saamaachaaram.com | శనివారం 26, సెప్టెంబర్ 2026 | సంపుటి :1 సంచిక : 251 | పేజీలు : 8 , వెల.2.00




2 లో..

## గంగమ్మ ఒడికి చేరిన
# ఖైరతాబాద్ మహా గణపయ్య



గంగమ్మ ఒడికి ఖైరతాబాద్ మహా గణపయ్య చేరుకున్నారు. హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ క్రేన్ నంబర్ - 4 దగ్గర పంచముఖ సంకట హర మహా గణపతిని నిమజ్జనం చేశారు. గణనాథుడికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం గంగమ్మ ఒడికి చేర్చారు. లంబోదరుడిని చూడటానికి భక్తులు భారీగా తరలివచ్చారు. భక్తుల రద్దీ నేపథ్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. భక్త జన సంద్రంగా ఆ ప్రాంతంమొత్తం మారింది.

# గుండారాజ్యం నుంచి గ్లోబల్ హబ్‌గా యూపీ


'2017కి ముందు రాష్ట్రంలో మాఫియా పాలన నడిచేది

'డబుల్ ఇంజిన్' ప్రభుత్వం వల్లే ఈ అద్భుత పరివర్తన

పాలనానుభవంతో కొత్త పాలసీలు

స్థానిక తయారీదారులకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు

కేంద్ర హోం మంత్రి అమిత్ షా



2 లో..

ఉత్తర్ ప్రదేశ్‌లో గతంలో రాజ్యమేలిన మాఫియాను భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం పూర్తిగా తుడిచిపెట్టేసిందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. ఇప్పుడు పరిశ్రమలు, పెట్టుబడులకు ఎంతో అనుకూలమైన వాతావరణాన్ని యోగీ సర్కారు సృష్టించిందని అమిత్ షా చెప్పారు. ఇవాళ (శుక్రవారం) నోయిడాలో నిర్వహించిన 'యుపీ ఇంటర్నేషనల్ ట్రేడ్ షో 2026' ప్రారంభోత్సవంలో అమిత్ షా ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.



## బ్యాంకుల సమ్మె
# నేపథ్యంలో సర్కారు నిర్ణయం

ప్రభుత్వ రంగ బ్యాంకుల ఉద్యోగుల మూడు రోజుల సమ్మె నేపథ్యంలో కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. కేంద్రప్రభుత్వం తన ఉద్యోగులకు 2026 సెప్టెంబరు సంబంధించిన వేతనాలను ఐదు రోజులు ముందుగా, శుక్రవారమే(సెప్టెంబరు 25న) చెల్లించనుంది. ఉద్యోగులకు వేతనాలతోపాటు కేంద్ర ప్రభుత్వ పెన్షన్‌దారుల పింఛన్లు కూడా శుక్రవారమే వారివారి బ్యాంకు ఖాతాల్లో జమ కానున్నాయి. ఇందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్ని శాఖలు, విభాగాలను కేంద్రం ఇప్పటికే ఆదేశించింది.

2



## కేదార్‌నాథ్‌లో 5 నెలల్లోనే
# 50 టన్నుల చెత్త.. మూడేళ్ల కంటే ఇదే అధికం!

ప్రముఖ శైవక్షేత్రమైన కేదార్‌నాథ్‌లో పర్యాటకుల రద్దీతో రోజురోజుకూ చెత్తాచెదారం ఎక్కువైపోతోంది. యాత్రికుల రద్దీ ప్రభావం కారణంగా.. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు కేవలం ఐదు నెలల్లోనే సుమారు 50.30 మెట్రిక్ టన్నుల చెత్త పేరుకుపోయింది. గత మూడేళ్లలో ఎన్నడూలేని విధంగా ఇంత భారీగా వ్యర్థాలు పేరుకుపోవడం ఆందోళన కలిగిస్తోంది. ఉత్తర్‌ప్రదేశ్‌లోని నొయిడాకు చెందిన అమిత్ గుప్తా అనే వ్యక్తి సమాచార హక్కు చట్టం(ఆర్‌టీఐ) కింద కోరిన వివరాల మేరకు కేదార్‌నాథ్ నగర్ పంచాయతీ కార్యాలయం ఇచ్చిన సమాధానంలో ఈ వివరాలు వెల్లడయ్యాయి.

2

## సాహితీ ఇన్‌ఫ్రా కేసులో ఎమ్మెల్యే
# అరికెపూడి గాంధీకి ఈడీ నోటీసులు



2

శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి ఈడీ అధికారులు ఈరోజు (శుక్రవారం) నోటీసులు జారీ చేశారు. సాహితీ ఇన్‌ఫ్రా మనీలాండరింగ్ కేసులో ఈ సమన్లు ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ నెల 27వ తేదీన ఆయన విచారణకు రావాలని ఈ నోటీసులో తెలిపారు. రూ.2.1 కోట్ల లావాదేవీలపై ఆరా తీయనున్నారు. తెలంగాణ పోలీసులు నమో దు చేసిన ఆధారంగా ఈడీ అధికా రులు ఈ నోటీసులు ఇచ్చినట్లు తెలుస్తోంది. ఫ్రీ లాంచ్ పేరుతో కొనుగోలుదారుల నుంచి నగదు వసూలు చేసినట్లు అరికెపూడి గాంధీపై ఆరోపణలు ఉన్నాయి.



2

# బాలాపూర్ లడ్డూ వేలం.. రూ.39 లక్షలకు ప్రణీత్ రెడ్డి సొంతం

## ఎండీఆర్ సెస్ కాదు, పన్ను కాదు,
# ప్రజలపై భారం లేదు: కేంద్ర మంత్రి నిర్మలాసీతారామన్



2

మరికొద్ది రోజుల్లో కొన్ని రకాల యూపీఐ లావాదేవీలపై ఎండీఆర్ చార్జీలు అమల్లోకి రానున్న నేపథ్యంలో కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ తాజాగా కీలక ప్రకటన చేశారు. ఎండీఆర్ చార్జీ సెస్స్ లేదా పన్ను కాదని అన్నారు. కాబట్టి ప్రజలపై ఎలాంటి భారం ఉండదని స్పష్టం చేశారు. ప్రభుత్వానికి వచ్చే ఆదాయం కూడా ఏమీ లేదని చెప్పారు.చెల్లింపుల వ్యవస్థ నిర్మహణకు బలోపేతానికి ఎండీఆర్ చార్జీలు ఉపయోగిస్తారని వివరించారు.



## 24 గంటల్లో రాజీనామా
# చేయాలి.. లేదంటే దేశవ్యాప్త ఆందోళన.!



## ఆసియా క్రీడలు: తమిళనాడు అథ్లెట్లకు
# సీఎం విజయ్ భారీ నజరానా

ఇంటర్నెట్ డెస్క్: ఆసియా క్రీడల్లో పతకాలు సాధించిన తమిళనాడు అథ్లెట్లకు ఆ రాష్ట్ర సీఎం సి. జోసెఫ్ విజయ్ నగదు ప్రోత్సాహకాలు ప్రకటిస్తున్నారు. తాజాగా 4ఐ400 మీటర్ల మిక్స్‌డ్ రిలేలో భారత్‌కు రజత పతకం వచ్చిన సంగతి తెలిసిందే. ఈ టీమ్‌లో భాగమైన తమిళనాడు అథ్లెట్లు విద్య రామరాజ్, విశాల్‌లకు చెరో రూ.50లక్షల నజరానా ప్రకటించారు. ఈ మేరకు తమిళనాడు సీఎంఓ ఎక్స్ వేదికగా అథ్లెట్లను ప్రశంసిస్తూ పోస్ట్ పెట్టింది. ఇటీవలే ఆసియా క్రీడల్లో భారత్‌కు తొలి స్వర్ణం అందించిన మహిళా క్రికెట్ జట్టులో భాగమైన యువ ప్లేయర్ జి.కమలినికి సీఎం విజయ్ రూ.75 లక్షల నజరానా ప్రకటించిన సంగతి తెలిసిందే.'4ఐ400 మీటర్ల మిక్స్‌డ్ రిలేలో రజత పతకం సాధించిన భారత అథ్లెట్లకు శుభాకాంక్షలు. నలుగురు సభ్యులున్న భారత మిక్స్‌డ్ రెలే జట్టులో ఇద్దరు తమిళనాడుకు చెందిన అథ్లెట్లు ఉండటం రాష్ట్ర క్రీడా రంగానికి గర్వకారణం. విద్య రామరాజ్, విశాల్‌ల ప్రతిభను గుర్తించి తమిళనాడు ప్రభుత్వం చెరో రూ.50లక్షల చొప్పున నజరానా ఇవ్వాలని నిర్ణయించింది. వీరిద్దరూ తమిళనాడు స్పోర్ట్స్ డెవలప్‌మెంట్ అథారిటీ (శాప్)కి చెందిన 'ఎలైట్ స్పోర్ట్స్‌పర్సన్ స్కీమ్' కింద ఆర్థిక సాయం పొందనున్నారు. విద్య, విశాల్ సాధించిన విజయం క్రీడల్లో రాణించాలనుకునే యువతకు స్ఫూర్తినిస్తుంది. భారత్‌తో పాటు తమిళనాడుకు గర్వకారణంగా నిలిచిన వీరిద్దరూ భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని కోరుకుంటున్నా' అని సీఎం విజయ్ పేర్కొన్నారు.

అర్జున్ సమాచారమ్

# గంగమ్మ ఒడికి చేరిన ఖైరతాబాద్ మహా గణపయ్య










హైదరాబాద్,

గంగమ్మ ఒడికి ఖైరతాబాద్ మహా గణపయ్య చేరుకున్నారు. హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ క్రేన్ నంబర్ – 4 దగ్గర పంచముఖ సంకట హర మహా గణపతిని నిమజ్జనం చేశారు. గణనాథుడికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం గంగమ్మ ఒడికి చేర్చారు. లంబోదరుడిని చూడటానికి భక్తులు భారీగా తరలివచ్చారు. భక్తుల రద్దీ నేపథ్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. భక్త జన సంద్రంగా ఆ ప్రాంతంమొత్తం మారింది. సెక్రటేరియట్ సౌత్ ఈస్ట్ మార్గంలో భక్తులు కిక్కిరిసి పోయారు.కాగా, అప్పర్ ట్యాంక్ బండ్‌పై అత్యంత కోలాహలంగా వినాయక విగ్రహాల నిమజ్జనోత్సవాలు కొనసాగుతున్నాయి. జంట నగరాల నుంచి భారీగా విగ్రహాలు తరలివస్తున్నాయి. 12 క్రేన్ల ద్వారా నిమజ్జనం ప్రక్రియ కొనసాగుతోంది. భద్రతకోసం పోలీస్ కంట్రోల్ రూం ద్వారా 58 సీసీటీవీ కెమెరాలతో పోలీసులు పటిష్ఠ నిఘా ఏర్పాటు చేశారు. ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం పూర్తి అయ్యేలా అప్పర్ ట్యాంక్ బండ్‌పై భారీగా పోలీసులు బందోబస్తు నిర్వహిస్తున్నారు. ప్రతి క్రేన్ వద్ద ఒక ఎస్ఐ, ఐదుగురు పోలీస్ సిబ్బందితో పర్యవేక్షిస్తున్నారు. నిమజ్జన ప్రాంతాల్లో రంగంలోకి 25 క్రైమ్ టీమ్స్, 10 షీ టీమ్స్ బృందాలు విధులు నిర్వహిస్తున్నారు. ఉదయం 5 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు 479 విగ్రహాల నిమజ్జనం పూర్తి అయ్యాయని పోలీసులు పేర్కొన్నారు.

# బ్యాంకుల సమ్మె నేపథ్యంలో సర్కారు నిర్ణయం

న్యూఢిల్లీ,

ప్రభుత్వ రంగ బ్యాంకుల ఉద్యోగుల మూడు రోజుల సమ్మె నేపథ్యంలో కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. కేంద్రప్రభుత్వం తన ఉద్యోగులకు 2026 సెప్టెంబరు సంబంధించిన వేతనాలను ఐదు రోజులు ముందుగా, శుక్రవారమే(సెప్టెంబరు 25న) చెల్లించనుంది. ఉద్యోగులకు వేతనాలతోపాటు కేంద్ర ప్రభుత్వ పెన్షన్‌దారుల పింఛన్లు కూడా శుక్రవారమే వారివారి బ్యాంకు ఖాతాల్లో జమ కానున్నాయి. ఇందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్ని శాఖలు, విభాగాలను కేంద్రం ఇప్పటికే ఆదేశించింది. రక్షణ, తపాలా, టెలికాం సహా అన్ని శాఖలు, అన్ని కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల ఉద్యోగులు, పారిశ్రామి క ఉద్యోగులు, కేంద్ర ఫించనుదారులకు ఈ నిర్ణయం వర్తిస్తుంది. శుక్రవారం చెల్లించే మొత్తాన్ని అడ్వాన్స్‌గా పరిగణిస్తారు. పూర్తి నెల జీతం లెక్క తేలిన తర్వాత ఏమైనా తేడాలు ఉంటే అక్టోబరు నెల జీతంలో వాటిని సర్దుబాటు చేస్తారు. కాగా, సెప్టెంబరు 26 నుంచి అక్టోబరు 4వ తేదీ వరకు తొమ్మిది రోజుల్లో ప్రభుత్వ రంగ బ్యాంకులు మూడు రోజులు మాత్రమే పని చేయనున్నాయి.

# కేదార్‌నాథ్‌లో 5 నెలల్లోనే 50 టన్నుల చెత్త.. మూడేళ్ల కంటే ఇదే అధికం!

ఇంటర్నెట్ డెస్క్:

ప్రముఖ శైవక్షేత్రమైన కేదార్‌నాథ్‌లో పర్యాటకుల రద్దీతో రోజురోజుకూ చెత్తాచెదారం ఎక్కువైపోతోంది. యాత్రికుల రద్దీ ప్రభావం కారణంగా.. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు కేవలం ఐదు నెలల్లోనే సుమారు 50.30 మెట్రిక్ టన్నుల చెత్త పేరుకుపోయింది. గత మూడేళ్లలో ఎన్నడూలేని విధంగా ఇంత భారీగా వ్యర్థాలు పేరుకుపోవడం ఆందోళన కలిగిస్తోంది.ఉత్తర్‌ప్రదేశ్‌లోని నొయిడాకు చెందిన అమిత్ గుప్తా అనే వ్యక్తి సమాచార హక్కు చట్టం(ఆర్‌టీఐ) కింద కోరిన వివరాల మేరకు కేదార్‌నాథ్ నగర్ పంచాయతీ కార్యాలయం ఇచ్చిన సమాధానంలో ఈ వివరాలు వెల్లడయ్యాయి. గణాంకాల ప్రకారం.. కేదార్‌నాథ్‌లో 2023లో 32.58 టన్నులు, 2024లో 26.10 టన్నులు, 2025లో 21.40 టన్నుల వ్యర్థాలు నమోదయ్యాయి. అయితే.. ఈ ఏడాది ఏప్రిల్–ఆగస్టు నెలల్లోనే అది 50.30 టన్నులకు చేరింది. ఈ పరిమాణం 2023 ఏడాది మొత్తంతో పోలిస్తే సుమారుగా 54 శాతం ఎక్కువ కాగా.. 2024తో పోలిస్తే 93 శాతం, 2025తో పోలిస్తే ఏకంగా 135 శాతం అధికం కావడం గమనార్హం.ఈ ఏడాది నెలల వారీగా చూస్తే.. ఏప్రిల్‌లో 1.7 టన్నుల వ్యర్థాలు నమోదువ్వగా.. మే నెలలో యాత్రికుల రద్దీ పెరగడంతో అది ఒక్కసారిగా 16.3 టన్నులకు చేరింది. జూన్‌లో 11.5 టన్నులు, జూలైలో 10.5 టన్నులు, ఆగస్టులో 10.3 టన్నుల చెత్త పేరుకుపోయింది. ఈ వ్యర్థాల ద్వారా ఇప్పటివరకు సుమారు 20 మెట్రిక్ టన్నుల ప్లాస్టిక్ వెలువడినట్లు తెలుస్తోంది. ఇందులో 18.5 టన్నులు(సుమారు 92.5 శాతం) ప్రాసెస్ చేసినట్లు అధికారులు తెలిపారు. మరో 1.5 టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు అలాగే ఉన్నాయని చెప్పారు.కేదార్‌నాథ్‌లో చెత్త నిర్వహణ కోసం 30 వేల చదరపు అడుగుల ల్యాండ్‌ఫిల్ సామర్థ్యం ఉన్నట్లు అక్కడి పంచాయతీ కార్యాలయం వెల్లడించింది. ప్రస్తుతం.. అందులో 28 వేల చదరపు అడుగుల స్థలం మిగిలుందని పేర్కొంది. ఐదేళ్ల కాలంలో అక్కడ 4 ల్యాండ్‌ఫిల్స్ నిర్మించినట్లు తెలిపింది.

# గుండారాజ్యం నుంచి గ్లోబల్ హబ్‌గా యూపీ


**‘2017కి ముందు రాష్ట్రంలో మాఫియా పాలన నడిచేది**

**‘డబుల్ ఇంజిన్’ ప్రభుత్వం వల్లే ఈ అద్భుత పరివర్తన**

**పాలనానుభవంతో కొత్త పాలసీలు**

**స్థానిక తయారీదారులకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు**

**కేంద్ర హోం మంత్రి అమిత్ షా**



నోయిడా (ఉత్తర ప్రదేశ్),

ఉత్తర్ ప్రదేశ్‌లో గతంలో రాజ్యమేలిన మాఫియాను భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం పూర్తిగా తుడిచిపెట్టేసిందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. ఇప్పుడు పరిశ్రమలు, పెట్టుబడులకు ఎంతో అనుకూలమైన వాతావరణాన్ని యోగి సర్కారు సృష్టించిందని అమిత్ షా చెప్పారు. ఇవాళ (శుక్రవారం) నోయిడాలో నిర్వహించిన ‘యుపీ ఇంటర్నేషనల్ ట్రేడ్ షో 2026’ ప్రారంభోత్సవంలో అమిత్ షా ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కేంద్ర హోంమంత్రి యూపీలో 2017కి ముందున్న పరిస్థితులను, యోగి ఆదిత్యనాథ్ ముఖ్యమంత్రి అయిన తర్వాత జరిగిన మార్పులను ప్రస్తావించారు.

**గుండారాజ్యం నుంచి శాంతిభద్రతల వైపు**

‘2017కి ముందు రాష్ట్రంలో మాఫియా పాలన నడిచేది. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి యోగి ఆదిత్యనాథ్ సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత శాంతిభద్రతలను పునరుద్ధరించారు. రౌడీయిజం, మాఫియా మూలాలను ఉపేక్షించకుండా తొలగించడమే ఈరోజు రాష్ట్రంలో భారీ పెట్టుబడులకు కారణం’ అని అమిత్ షా తెలిపారు.‘2013లో అప్పటి సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) ప్రభుత్వం పరిశ్రమలను ఆకర్షించడానికి ఒక ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్ ఏర్పాటు చేయాలనుకుంది. కానీ లఖ్‌నవూలో శాంతిభద్రతలు క్షీణించడంతో ఆ కార్యక్రమాన్ని ఢిల్లీకి తరలించాల్సి వచ్చింది. అధికారులు కూడా లఖ్‌నవూ వాతావరణం బాగోలేదని ఒప్పుకున్నారు. కానీ నేడు ఆ పరిస్థితి పూర్తిగా మారింది’ అని అమిత్ షా వ్యాఖ్యానించారు. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్రంలో యోగి ఆదిత్యనాథ్ నాయకత్వంలోని ‘డబుల్ ఇంజిన్’ ప్రభుత్వం వల్లే ఈ అద్భుత పరివర్తన సాధ్యమైందని అమిత్ షా కొనియాడారు. ఈ భద్రత, స్థిరత్వం వల్లే ఉత్తర్ ప్రదేశ్ ఈరోజు 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ వరుసగా మూడుసార్లు ప్రజల నమ్మకాన్ని గెలుచుకుని రాజకీయ స్థిరత్వాన్ని అందించారని, దీనివల్ల విధాన నిర్ణయాలు వేగంగా అమలవుతున్నాయని అమిత్ షా చెప్పారు. పాలనానుభవంతో కొత్త పాలసీలు తెస్తూ భారత్‌ను ప్రపంచ తయారీ కేంద్రంగా మోదీ తీర్చిదిద్దారని అమిత్ షా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా అమిత్ షా ‘హణుశా’ (ఒకే జిల్లా – ఒకే ఉత్పత్తి) నూతన వెబ్‌సైట్‌ను ప్రారంభించారు. ఈ పథకం ద్వారా యూపీ యువత ఉపాధి కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్లే అవసరం లేకుండా సొంత ఊర్లోనే ఉద్యోగాలు పొందుతున్నారని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ ట్రేడ్ షో ద్వారా స్థానిక తయారీదారులకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభిస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

# 24 గంటల్లో రాజీనామా చేయాలి.. లేదంటే దేశవ్యాప్త ఆందోళన.!

ఇంటర్నెట్ డెస్క్:

కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్(సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామాను డిమాండ్ చేస్తూ కాక్రోచ్ జనతా పార్టీ(సీజేపీ) ఉద్యమానికి సిద్ధమైంది. 24 గంటల్లో ఆయన రాజీనామా చేయకపోతే.. వచ్చే నెల 2 నుంచి ముంబైలో దేశవ్యాప్తంగా నిరసనలు చేపడతామని సీజేపీ చీఫ్ అభిజీత్ దీప్కే ప్రకటించారు. ఆ తర్వాత క్రమంగా దేశవ్యాప్తంగా అన్ని ప్రాంతాలకు విస్తరించేలా చేస్తామన్నారు.ఎన్నికల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ(సర్) ప్రక్రియలో భాగంగా.. భారీగా ఓటర్లను తొలగించారంటూ సీజేపీ అభ్యంతరం తెలుపుతోంది. ఇదే ప్రధానాంశంగా ‘ఎలక్షన్ కమిషన్ ఠీక్ కరో’ పేరిట దేశవ్యాప్తంగా ప్రచారం చేపడుతోంది. ‘సర్’ ప్రక్రియ పూర్తైన రాష్ట్రాల్లో వెలువడిన గణాంకాల ఆధారంగా.. డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాల నుంచి సుమారు 13 కోట్లకు పైగా పేర్లు తొలగించారని సీజేపీ ఆరోపిస్తోంది. ఇలా పెద్దఎత్తున ఓట్లను తొలగించడంతో ఓటు హక్కుపై ప్రభావం చూపుతుందని అభిజీత్ దీప్కే ఆరోపించారు. ప్రతి ఓటును చట్టబద్ధంగా, పారదర్శకంగా, సమర్థవంతమైన సమీక్షకు లోబడి ఉందని ఈసీ వివరించాల్సిన బాధ్యత ఉందని ఆయన పేర్కొన్నారు.ఎన్నికల కమిషన్‌లో ‘సర్’ ప్రక్రియకు సంబంధించిన కొన్ని అంశాలపై ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి అభ్యంతరాలు వ్యక్తం చేశారంటూ వచ్చిన వార్తల నేపథ్యంలో.. సీజేపీ మరింత జోరుగా ప్రచారం చేస్తోంది. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయకపోతే దేశవ్యాప్త ఆందోళనతో పాటు ఢిల్లీలో ‘జంతర్ మంతర్ 2.0’ తరహా నిరసన చేపడతామని సీజేపీ గతంలో ప్రకటించింది. గురువారం ప్రకటించిన 48 గంటల గడువు అనంతరం.. అక్టోబర్ 2న ముంబై నుంచి నిరసనలు ప్రారంభిస్తామని దీప్కే తెలిపారు.

# ఎండీఆర్ సెస్ కాదు, పన్ను కాదు, ప్రజలపై భారం లేదు: కేంద్ర మంత్రి నిర్మలాసీతారామన్

ఇంటర్నెట్ డెస్క్:

మరికొద్ది రోజుల్లో కొన్ని రకాల యూపీఐ లావాదేవీలపై ఎండీఆర్ చార్జీలు అమల్లోకి రానున్న నేపథ్యంలో కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ తాజాగా కీలక ప్రకటన చేశారు. ఎండీఆర్ చార్జీ సెస్స్ లేదా పన్ను కాదని అన్నారు. కాబట్టి ప్రజలపై ఎలాంటి భారం ఉండదని స్పష్టం చేశారు. ప్రభుత్వానికి వచ్చే ఆదాయం కూడా ఏమీ లేదని చెప్పారు.చెల్లింపుల వ్యవస్థ నిర్మహణకు బలోపేతానికి ఎండీఆర్ చార్జీలు ఉపయోగిస్తారని కేంద్ర మంత్రి వివరించారు. యూపీఐ చెల్లింపుల వ్యవస్థతో ముడిపడ్డ సంస్థలే ఈ చార్జీలను పంచుకుంటాయని చెప్పారు. క్రెడిట్ కార్డు, డెబిట్ కార్డులపై ఇప్పటికే వ్యాపారులు ఎండీఆర్ చార్జీలు చెల్లిస్తున్నారని గుర్తుచేశారు. కాబట్టి యూపీఐ ఎండీఆర్ చార్జీ కొత్తదేమీ కాదని అన్నారు. కస్టమర్లపై భారం పడుతున్నట్టు భావించకూడదని చెప్పారు.అక్టోబర్ 15 నుంచీ ఎండీఆర్ చార్జీ అమల్లోకి రానున్న విషయం తెలిసిందే. ఈ చార్జీని చెల్లింపుల విలువలో 0.4 శాతంగా ఎన్‌పీసీఐ ఖరారు చేసింది. రూ.2 వేలకు పైబడిన కొన్ని వాణిజ్య యూపీఐ చెల్లింపులపై ఈ చార్జీ విధించనున్నారు. అంతేకాకుండా, ఈ చార్జీ గరిష్ఠంగా రూ.300 దాటకూడదని కూడా ఎన్‌పీసీఐ పేర్కొంది. ఇక అత్యవసర సేవలైన రైల్వే, టెలికం, ఫ్యూయల్, ఇన్సూరెన్స్ వంటి విషయాల్లో ఎండీఆర్ చార్జీని రూ.5 కే పరిమితం చేశారు.అంతేకాకుండా, చిన్న వ్యాపారాలకు నెలకు రూ.1 లక్షల వరకూ ఎండీఆర్ చార్జీలు కూడా ఉండవని ప్రభుత్వం పేర్కొంది. 96 శాతం వాణిజ్య యూపీఐ లావాదేవీలపై ఎలాంటి చార్జీలు ఉండవని తెలిపింది. ఎన్‌పీసీఐ చెప్పేదాని ప్రకారం, ఎండీఆర్ చార్జీలో 40 శాతం కస్టమర్‌కు చెందిన బ్యాంకుకు వెళుతుంది. 30 శాతం పేమెంట్ గేట్‌వేకు, 20 శాతం యూపీఐ యాప్‌కు, 10 శాతం స్పాన్సరింగ్ బ్యాంకుకు చెందుతాయి.

# సాహితీ ఇన్‌ఫ్రా కేసులో ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి ఈడీ నోటీసులు

హైదరాబాద్,

శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి ఈడీ అధికారులు ఈరోజు (శుక్రవారం) నోటీసులు జారీ చేశారు. సాహితీ ఇన్‌ఫ్రా మనీలాండరింగ్ కేసులో ఈ సమన్లు ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ నెల 27వ తేదీన ఆయన విచారణకు రావాలని ఈ నోటీసులో తెలిపారు. రూ.2.1 కోట్ల లావాదేవీలపై ఆరా తీయనున్నారు. తెలంగాణ పోలీసులు నమోదు చేసిన ఖీ×= ఆధారంగా ఈడీ అధికారులు ఈ నోటీసులు ఇచ్చినట్లు తెలుస్తోంది.ప్రీ లాంచ్ పేరుతో కొనుగోలుదారుల నుంచి నగదు వసూలు చేసినట్లు అరికెపూడి గాంధీపై ఆరోపణలు ఉన్నాయి. ఈ నిధులను కుటుంబ సభ్యుల ఖాతాలకు మళ్లించినట్లు ఆరోపణలు ఉన్నాయి. గతంలో రూ.161 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేసిన విషయం తెలిసిందే. మరో విడతలో రూ.12.6 కోట్ల ఆస్తులను అటాచ్ చేశారు. ఇప్పటివరకు 56 బ్యాంక్ ఖాతాలను అధికారులు సీజ్ చేశారు. సాహితీ ఇన్‌ఫ్రా ఎండీ లక్ష్మీనారాయణను 2024లో అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే.

# భారీ వర్షాలతో వంశధార, నాగావళి నదులకు వరద ఉద్ధృతి

భారీ వర్షాల నేపథ్యంలో ఉత్తరాంధ్రలోని ప్రధాన నదులైన వంశధార, నాగావళిలో వరద ఉద్ధృ క్రమంగా పెరుగుతోంది. నదీ ప్రవాహం పోటెత్తుతుండటంతో అధికారులు ప్రధాన బ్యారేజీల వద్ద మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. ఈ క్రమంలో నదీ పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ సూచించింది. వంశధార నదిపై ఉన్న గొట్టా బ్యారేజ్ వద్ద అధికారులు మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. ప్రస్తుతం ఈ బ్యారేజ్‌లోకి 41,014 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుండగా, అంతే మొత్తంలో నీటిని సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. మరోవైపు నాగావళి నదిలోనూ వరద ప్రవాహం కొనసాగుతోంది. తోటపల్లి బ్యారేజ్ వద్ద ఇన్–ఫ్లో, అవుట్–ఫ్లో 45,661 క్యూసెక్కులుగా నమోదవుతోంది. నాగావళి నదిపై ఉన్న నారాయణపురం ఆనకట్ట వద్ద ప్రవాహం 59,700 క్యూసెక్కులకు చేరడంతో అధికారులు అక్కడ కూడా మొదటి ప్రమాద హెచ్చరికను అమలులోకి తెచ్చారు. ఈ పరిస్థితులపై రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ స్పందిస్తూ.. నదీ పరివాహక ప్రాంతాల ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

# బాలాపూర్ లడ్డూ వేలం.. రూ.39 లక్షలకు ప్రణీత్ రెడ్డి సొంతం

హైదరాబాద్,

భాగ్యనగరంలో ఎంతో ప్రత్యేకత ఉన్న బాలాపూర్ వినాయకుడి లడ్డూను రూ.39 లక్షలకు సామ ప్రణీత్ రెడ్డి దక్కించుకున్నారు. గతేడాది బాలాపూర్ గణేశుడి లడ్డూ ధర రూ.35 లక్షలు పలుకగా.. ఈ సారి రూ.4 లక్షలు అదనంగా లడ్డూ ధర పలికింది. అర్బన్ గ్రూప్‌కు చెందిన ప్రణీత్ రెడ్డి లడ్డూను వేలం పాటలో దక్కించుకున్నారు.అలాగే ఈ వేలం పాటలో మర్రి రవికిరణ్ రెడ్డి (చంపాపేట్), కేవీఏ ఫ్లవర్ మర్చంట్– కందాడ శాలిని వీరేందర్ రెడ్డి (చంపాపేట్), కంచర్ల శివా రెడ్డి (హస్తినాపురం), ది సుషీ కో– సామ దయానంద్ రెడ్డి ఓ సామ వరణంద్ రెడ్డి(లండన్), జీఎన్ఆర్ డెవలపర్స్ – గడ్డం నవీన్ రెడ్డి (హస్తినాపురం), శ్రీకాంత్– పీఎస్‌కే గ్రూప్, ఇబ్రాం ప్రత్యూష్ (బాలాపూర్) పాల్గొన్నారు. చివరకు రూ.39 లక్షలకు ప్రణీత్ రెడ్డి లడ్డూను సొంతం చేసుకున్నారు. 21 కిలోల బాలాపూర్ గణేశుడి లడ్డూ కోసం 9 మంది దరఖాస్తు చేసుకోగా.. అందులో ఐదు కంపెనీలు ఉండటం విశేషం. కేవలం లడ్డూ కోసమే ఎన్ఆర్ఐలు బాలాపూర్‌కు తరలివచ్చారు.1994లో లడ్డూ వేలం పాట మొదలవగా.. తొలిసారి రూ.450 ధర పలికింది. ఇక అప్పటి నుంచి లడ్డూ ధర అంతకంతకూ పెరుగుతూ వస్తోంది. ఈ ఏడాది రూ.39 లక్షలకు చేరింది. బాలాపూర్ వినాయకుడి లడ్డూను సొంతం చేసుకుంటే సుఖసంతోషాలతో పాటు సిరిసంపదలూ కలుగుతాయని భక్తుల నమ్మకం. లడ్డూ వేలం ముగిసిన అనంతరం బాలాపూర్ గణేశ్ విగ్రహం నిమజ్జనం ఊరేగింపు ప్రారంభమైంది. బాలాపూర్ వినాయకుడిని హుస్సేన్‌సాగర్‌లో నిమజ్జనం చేయనున్నారు.

# తీవ్ర వాయుగుండం ఎఫెక్ట్..

**జలదిగ్బంధంలో కళ్లికోట!**

**నాలుగు రోజులుగా భారీ వర్షాలు.. విద్యుత్, రాకపోకలు బంద్**

పార్వతీపురం మన్యం

కోమరాడ మండలం కళ్లికోట గ్రామాన్ని వరద నీరు చుట్టుముట్టింది.గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో గ్రామం చుట్టూ నీరు చేరడంతో.. ప్రజలు బయటకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో పాటు రాకపోకలు కూడా పూర్తిగా బంద్ అయ్యాయి.చుట్టూ నీరు.. మధ్యలో గ్రామం.. ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.అధికారులు, ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించి సహాయక చర్యలు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# భూసేకరణలో దళారుల చేతిలో మోసపోవద్దు

## ఎక్కువ నష్టపరిహారం ఇప్పిస్తామంటూ మోసం చేసే మధ్యవర్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

అర్జున్ సమాచారం. సెప్టెంబర్ 25. పెద్దపల్లి.



భూసేకరణలో భాగంగా భూములు కోల్పోతున్న బాధితులు దళారులు, మధ్యవర్తుల మాటలు నమ్మి మోసపోవద్దని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నష్టపరిహారాన్ని నేరుగా బాధితులకే అందజేస్తామని శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లాలోని రామగుండం, ఎన్టీపీసీ, సింగరేణి, రాజాపూర్ ప్రాంతాలతో పాటు జాతీయ రహదారులు, రైల్వే మార్గాల విస్తరణకు సంబంధించి భూసేకరణ ప్రక్రియ కొనసాగుతోందని కలెక్టర్ తెలిపారు. ఈ నేపథ్యంలో కొంతమంది దళారులు, మధ్యవర్తులు ప్రజలను నమ్మించి, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అధిక నష్టపరిహారం ఇప్పిస్తామని చెప్పి డబ్బులు వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. భూములు కోల్పోతున్న బాధితులు ఇలాంటి వ్యక్తుల మాయమాటలను నమ్మి మోసపోవద్దని, అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అందాల్సిన నష్టపరిహారాన్ని సంబంధిత అధికారులు నేరుగా బాధితులకు తెలియజేసి చెల్లిస్తారని స్పష్టం చేశారు. సింగరేణి, పరిశ్రమలు, జాతీయ రహదారులు, రైల్వే భూసేకరణకు సంబంధించి ఎవరైనా మధ్యవర్తులు డబ్బులు డిమాండ్ చేసినా లేదా మోసపూరితంగా వ్యవహరించినా వెంటనే సంబంధిత అధికారులకు లేదా పోలీసులకు సమాచారం అందించాలని కలెక్టర్ కోరారు. అనధికార వ్యక్తులను నమ్మి ప్రజలు ఆర్థికంగా నష్టపోవద్దని సూచించారు.

# మల్లేశ్వరి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్






అర్జున్ సమాచారం. సెప్టెంబర్ 25. రామగిరి. డెస్క్.

రామగిరి మండలం లద్నాపూర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ మేడగోని రాజయ్య సోదరి అరెల్లి మల్లేశ్వరి ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ లద్నాపూర్ గ్రామానికి వెళ్లి మల్లేశ్వరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణ, మండల అధ్యక్షుడు శంకేసి రవీందర్, మాజీ మండల రైతుబంధు అధ్యక్షుడు మ్యాదరవేన కుమార్, నాయకులు కాపరబోయిన భాస్కర్, రొడ్డ శ్రీనివాస్, దామెర శ్రీనివాస్, బర్ల కుమార్, తుమ్మల అశోక్, బడికెల శ్రీనివాస్, గెల్లు భార్గవ్, గొర్రె రవి, గొర్రె నాగరాజు, మేడగోని రాజీర్, చిప్ప రాజు, బేతు రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# సుందిళ్ల లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో డైరెక్టర్లు, జీఎంల ప్రత్యేక పూజలు



అర్జున్ సమాచారం. సెప్టెంబర్ 25. రామగిరి డెస్క్.



రామగిరి మండలం సుందిళ్ల గ్రామంలోని ప్రసిద్ధ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని శుక్రవారం డైరెక్టర్లు, జనరల్ మేనేజర్లు సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు. డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ, సౌత్ సెంట్రల్ జోన్, హైదరాబాద్ టి.ఆర్. కన్నన్, డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ హైదరాబాద్ రీజియన్--2 డాక్టర్ నగేష్ కుమార్, హైదరాబాద్ రీజియన్--1 డాక్టర్ ఐ. సత్యనారాయణ, డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ అశోక్ కుమార్‌తో పాటు ఆర్జీ--1 జీఎం లలిత్ కుమార్, ఆర్జీ--2 జీఎం లక్ష్మీపతి గౌడ్, ఆర్జీ--3 జీఎం మధుసూదన్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. ఆలయానికి వచ్చిన అధికారులకు ఆలయ అర్చకులు రుద్రభట్ల జయంతి శర్మతో పాటు ఆలయ నిర్వాహకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల అనంతరం అధికారులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ నిర్వాహకులు అధికారులను శాలువాలతో సత్కరించి, శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ చిత్రపటాలను జ్ఞాపికలుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ విశిష్టత, స్వామివారి ప్రాశస్త్యాన్ని అర్చకులు అధికారులకు వివరించారు. సుందిళ్ల శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం భక్తుల విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తోందని, నిత్యం భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ డైరెక్టర్ నరెడ్ల శ్రీనివాసరావు, రేణిగుంట రవి, మాటూరు సమ్మయ్య, ఓసీపీ--2 పీవో రాజశేఖర్, అధికారుల సంఘాల నాయకులు కోల శ్రీనివాస పాల్గొన్నారు.

# హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి..ఐసీటీసీ కౌన్సిలర్ సత్యానంద్



అర్జున్ సమాచారం. సెప్టెంబర్ 25. ముత్తారం. రిపోర్టర్.

హెచ్ఐవీ/ఎయిడ్స్ వ్యాధి వ్యాప్తి, నివారణ చర్యలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఐసీటీసీ కౌన్సిలర్ సత్యానంద్ సూచించారు. శుక్రవారం ముత్తారం మండలంలోని లక్కారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు, పాఠశాల సిబ్బందికి హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అమరేందర్ రావు ఆదేశాల మేరకు ఐసీటీసీ కౌన్సిలర్ సత్యానంద్, మచ్చుపేట ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఇన్‌ఛార్జ్ బొల్లం దీప్తితో కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హెచ్ఐవీ అనేది మనిషి రోగనిరోధక శక్తిని క్రమంగా దెబ్బతీసే వైరస్ అని, దీని ముదిరిన దశను ఎయిడ్స్ అంటారని వివరించారు. రక్షణ లేని లైంగిక సంబంధాలు, పరీక్షించని రక్తాన్ని ఎక్కించడం, ఉపయోగించిన సిరంజీలు లేదా సూదులను తిరిగి వినియోగించడం, హెచ్ఐవీ ఉన్న తల్లి నుంచి బిడ్డకు సంక్రమించే అవకాశం ఉందని తెలిపారు. అయితే హెచ్ఐవీ బాధితులతో కలిసి మెలిసి ఉండటం, కరచాలనం చేయడం, ఒకే పళ్లెంలో ఆహారం తీసుకోవడం లేదా దోమలు కుట్టడం ద్వారా హెచ్ఐవీ వ్యాప్తి చెందదని స్పష్టం చేశారు. యువత ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని, హెచ్ఐవీ బాధితుల పట్ల వివక్ష చూపకుండా వారికి అండగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం పుష్పలత, ఆశా కార్యకర్త కల్పనతో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఆకుతోట చెరువుకు మరమ్మతులు కరవు!

## -నీరు వృథా అవుతున్నా పట్టించుకోని సంబంధిత అధికారులు.

అర్జున్ సమాచారం. సెప్టెంబర్ 25. (స్టాఫ్ రిపోర్టర్) మంచిర్యాల జిల్లా.



జైపూర్ మండలం: పొనూర్ గ్రామంలోని ఆకుతోట చెరువు (కొత్తచెరువు) విషయంలో అధికారుల తీరుపై రైతులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. చెరువులో చేపల పెంపకానికి అనుమతులు ఇచ్చిన అధికారులు, నీటిని నిల్వ చేసే మత్తడి, తూముల మరమ్మతులను మాత్రం పట్టించుకోవడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. శిథిలావస్థకు చేరిన మత్తడి కారణంగా చెరువులోని నీరు వృథాగా బయటకు పోతుందని రైతులు చెబుతున్నారు. దీంతో చెరువు కింద సాగు చేస్తున్న రైతుల్లో ఆందోళన నెలకొంది. నీటిని సంరక్షించాల్సిన సమయంలో మత్తడి పరిస్థితిని పట్టించుకోకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని రైతులు మండిపడుతున్నారు. చేపల పెంపకానికి అనుమతులు ఇచ్చే సమయంలో చెరువు మత్తడి, తూముల పరిస్థితిని ఎందుకు పరిశీలించలేదని రైతులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు చెరువును క్షేత్రస్థాయిలో పరిశీలించి మత్తడి, తూములకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. అధికారులు స్పందించకపోతే సాగునీటి సమస్య మరింత తీవ్రతరం అయ్యే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# ఎన్నికల్లో బస్ గుర్తుకు వోటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలి.. జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్

ఆసిఫాబాద్:అర్జున్ సమాచారం డెస్క్ సెప్టెంబర్ 25.



ఆర్టీసీ విలీనం,కార్మిక హక్కులు ఎంప్లాయిస్ యూనియన్ తోనే సాధ్యమని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ అన్నారు. శుక్రవారం రోజున ఆసిఫాబాద్ డిపోలో ఎంప్లాయిస్ యూనియన్(ూ×ుఖజ) ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం వలన ఆర్టీసీ నష్టాల్లోకి వెళ్లిందని అన్నారు,ఎన్నికల్లో ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించి,విలీనం చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మూడు సంవత్సరాల్లో కార్మికులను మోసం చేసిందని అన్నారు,ఇప్పటికైనా ఆర్టీసీ కార్మికులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని అన్నారు,ఆర్టీసీ కార్మిక హక్కులు జుఖ తోనే సాధ్యమని అన్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం,కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పిస్తామని,అధికారుల వేధింపులు తగ్గిస్తామని,పిఆర్సి డబ్బులు పెండింగ్లో ఉన్న ,జజూ డబ్బులు ఇప్పిస్తామని అన్నారు. బ్రెడ్ విన్నెర్స్ స్కీం కింద ఉద్యోగులను రెగ్యులర్ చేసిన ఘనత ఎంప్లాయిస్ యూనియన్ దే అని అన్నారు,డిపోలో కార్మికుల సమస్యలు పరిష్కారం చేసిన ఘనత జుఖ దేనని,ఎన్నికలలో కార్మికులు బస్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుచున్నాము,2017,2021 ూ=జ బకాయిలు ఉద్యోగులకు ఇప్పించిన ఘనత ఎంప్లాయిస్ యూనియన్ అని అన్నారు,అలాగే 2025 కు సంబంధించి మెరుగైన వేతన సవరణ చేస్తామని,గ్యారేజీ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తాం. ఆర్టీసీ సంస్థ పరిరక్షణ కోసం ఆర్టీసీ కార్మికుల సమస్యలను ఎప్పటికప్పుడు యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి సత్వరమే పరిష్కరిస్తాం,డ్రైవర్, కండక్టర్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పిస్తామని,జజూ డబ్బులు ఇప్పిస్తామని,గ్యారేజీ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తాం ఆర్టీసీ సంస్థ పరిరక్షణ కోసం ఆర్టీసీ కార్మికుల సమస్యలను ఎప్పటికప్పుడు యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి సత్వరమే పరిష్కరిస్తాం,కార్యక్రమంలో ూ×ుఖజ జిల్లా అధ్యక్షుడు టి. దివాకర్, జుఖ డిపో సెక్రటరీ ఏల్పుల అశోక్,వర్కింగ్ ప్రెసిడెంట్ ూ సింగ్, రీజినల్ సహాయ కార్యదర్శి రఫిక్,గ్యారేజి కార్యదర్శి రవికుమార్తోపాటు తదితరులు పాల్గొన్నారు

PRGI NO: TGTEL/25/A5314
అర్జున్ సమాచారం
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక
ఎడిటర్ : లింగం రాజయ్య
బ్యూరో చీఫ్ : గిరవెన రాకేష్

# సంపాదకీయం...

## ముసుగులు మారాలి

నేరాల విషయంలో పోలీసులకు చిక్కినవారు నలుగురికి కనబడేందుకు ఇష్టపడక ముఖాలు దాచుకుంటూ వడి వడిగా వెళుతుంటారు. మీడియా కెమెరాలకు దొరకకుండా తలకు ఏదైనా అడ్డంగా పెట్టుకుంటారు. ఇలాంటి పరిస్థితుల్లో చాలామంది చేతి రుమాళ్లు, మాస్కులను వాడుతుంటారు. సమాజంలో గుర్తింపు ఉన్నవారు నేర అనుమానితుడిగా పోలీసుల పక్కన నడవడానికి సిగ్గుపడుతుంటారు. పరువు పోతుందనే భావనతో తమ ముఖాలు కనబడనీయరు. తెలిసిపోతే కుటుంబ సభ్యులకు తలవంపుగా ఉంటుందని తమ గుర్తింపును కనుమరుగు చేస్తుంటారు. సభ్యసమాజంలో పెద్ద మనుషుల్లా చలామణి అయ్యేవారి అసలు రంగు బయట పడ్డాక ముఖం చెల్లక ఇలా దాచేస్తూ ఉంటారు. పరిస్థితి మరీ ఘోరంగా ఉంటుంది. కెమెరా కంటికి చిక్కకుండా వారు పడే పాట్లు అన్ని ఇన్ని కావు. లండన్‌లో ఉంటూ ఉద్యోగాలు ఇప్పిస్తామని ఎందరినో మోసగించి కోట్లు కాజేసిన ఒకావిడను హైదరాబాద్ ఎయిర్ పోర్ట్‌లో పోలీసులు ఇటీవల అరెస్టు చేశారు.

యూ ట్యూబ్ రీళ్లలో ఆమె రూపం అందరికి తెలిసినా నలుగురిలో ముఖం ఎత్తుకోలేక మాస్కును, చేతిరుమాలును అడ్డం పెట్టుకొని ఆమె జారుకున్నారు. ఈ రోజుల్లో చేతిలో స్మార్ట్ ఫోన్ ఉంటే చాలు, క్షణాల్లో సమాచారం ప్రపంచానికి తెలిసిపోతోంది. పత్రికల్లో, టివిల్లో రాకముందే సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. లాభసాటి వ్యాపారం ఇది ఇలా ఉంటే, కొందరి ముఖాలకు పోలీసులే నల్లని ముసుగులు వేసి కోర్టుకు, మీడియా ముందుకు తెచ్చే సంఘటనలు చూస్తుంటాం. ఇది తప్పనిసరి అయిన చట్టపరమైన విషయం. అనుమానితుడిగా అరెస్టు అయినవారి గుర్తింపును బహిర్గతం చేయకుండా ఉంచడం పౌరుడిగా వారికి రాజ్యాంగపరంగా ఉన్న హక్కు. నేరం రుజువై కోర్టు శిక్ష విధించేదాకా ఆయన సాధారణ పౌరుడే. అందుకే ఆయన ముఖాన్ని ముసుగుతో కప్పుతున్నారు. టెస్ట్ ఐడెంటిఫికేషన్ పెరేడ్‌లో సాక్షులు గుర్తుపట్టేదాకా ఈ దాగుడుమూత అవసరం. ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ ప్రకారం ఈ పరేడ్ జరుగుతుంది. జాతీయ మానవ హక్కుల కమిషన్ సిఫారసుల మేరకు పరేడ్‌లో ఇతరులెవ్వరినీ అనుమతించరు.

# ఏవియేషన్ రంగంలో మెండుగా ఉపాధి అవకాశాలు

పెద్దపల్లి:అర్జున్ సమాచారం డెస్క్ సెప్టెంబర్ 25.

విమానయాన రంగంలో రాణించి మంచి కెరీర్ని సాకారం చేసుకోవాలనుకునే యువతకు ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయని వీటిని ఉపయోగించుకొని జీవితంలో ఉన్నతంగా ఎదగాలని ఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఏ సాంబశివ రావు సూచించారు. హైదరాబాద్ లోని ముషారాంబాగ్ లో ఉన్న గో ఫ్లై క్యాంపస్ ఏవియేషన్ ట్రైనింగ్ సంస్థ వారు గోదావరిఖని విచ్చేసి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులతో ఇంటరాక్ట్ అయ్యారు.

సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డి పేట మండలం నుండి ఈ సంస్థలో ట్రైనింగ్ పొందిన బి. అక్షయ మాట్లాడుతూ – తెలంగాణ రాష్ట్రంలో సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గౌరవనీయులు గరిమా అగర్వాల్ మరియు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రత్యేక శ్రద్ధతో ఏవియేషన్ రంగంలో కెరీర్ ని స్థిరపరుచుకోవాలనుకున్న వారికి వారధి పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి మరియు ప్రభుత్వ కళాశాలల్లో ఇంటర్ లేదా డిగ్రీ పూర్తి చేసిన అవివాహిత యువతకు (18 సంవత్సరాల నుండి 27 సంవత్సరాల వరకు) ఎయిర్ హోస్టెస్, ఎయిర్పోర్ట్ గ్రౌండ్ స్టాఫ్ విభాగాలలో ప్రత్యేక శిక్షణ అందిస్తున్నట్టు ఇందుకోసం ప్రతి బ్యాచ్ కి 45 మందికి ఉచిత ప్రవేశం కల్పిస్తున్నారని చెప్పారు (కోర్స్ ఫీజ్ ఒక లక్షా తొమ్మిది వేలు – 109000/ కలెక్టర్ చెల్లిస్తారు). కాబట్టి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ముందడుగు వేయాలని ఈ సంతలో ట్రైనింగ్ పొందిన రష్మిత, సుప్రియ, అయాన్ చెప్పారు. మొత్తం ఆరు నెలల నుండి 8 నెలల పాటు అవసరమైన వృత్తి నైపుణ్యాలు, కమ్యూనికేషన్ స్కిల్స్, ప్రయాణికుల సేవలు, వ్యక్తిత్వ వికాసం, గ్రూమింగ్, ఎయిర్పోర్ట్ నిర్వహణ తదితర అంశాల్లో సమగ్ర శిక్షణ విజయవంతంగా ట్రైనింగ్ పూర్తి చేసుకున్న అభ్యర్థులు దేశంలోని వివిధ విమానాశ్రయాల్లో ప్యాసింజర్ సర్వీస్ అసిస్టెంట్, బ్యాగేజ్ హ్యాండ్లింగ్ సర్వీస్, బిగ్ బడ్డీ తదితర విభాగాలలో నెలకు 18 వేల నుండి 25 వేల వరకు జీతం పొందే ఉద్యోగ అవకాశాలు పొందొచ్చని తెలియజేశారు. ఈ సువర్ణ అవకాశాన్ని పెద్దపల్లి జిల్లా కు చెందిన అర్హులైన యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని కళాశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీ ఏ సాంబశివ రావు తెలియజేశారు.

కళాశాల ప్లేస్మెంట్ సెల్ అధ్వర్యంలో నిర్వహించిన ఈ డ్రైవ్ లో మొత్తం 65 మంది పాల్గొనగా డి. అక్షయ, చౌదరి శిరీష, అజ్మీరా కృష్ణవేణి, సాయి శ్రీజ, ఇషా ఫాతిమా, అఖిల మరియు కావ్యశ్రీ మొత్తం ఏడుగురు సెలెక్ట్ అయ్యారని ప్లేస్మెంట్ ఆఫీసర్ డా. జీ సుబ్బారావు, ఖాఖజ మెంటార్ పి. ఉషా రాణి తెలియజేశారు. ఇంకా సవిత, నివేదిత, డా. ఏ సురేష్, డా. సతీష్, శ్రీ ప్రసాద్ మొదలగు అధ్యాపకులు పాల్గొన్నారు.

# అమృత్ 2.0 పనులను వేగవంతం చేయాలి

### –జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య

అర్జున్ సమాచారం. సెప్టెంబర్ 25. (స్టాఫ్ రిపోర్టర్) మంచిర్యాల జిల్లా.






మంచిర్యాల జిల్లా:సెప్టెంబర్ 25, 2026:ప్రజలకు నిరంతరం శుద్ధమైన త్రాగునీటిని అందించే లక్ష్యంతో చేపట్టిన అమృత్ 2.0 పథకం పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. శుక్రవారం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కొనసాగుతున్న అమృత్ 2.0 పథకంలో భాగంగా నస్పూర్‌లోని ఆర్‌కే–6 వద్ద నిర్మిస్తున్న 1 వేయి కిలోలీటర్ల సామర్థ్యం గల ఎలివేటెడ్ లెవల్ సర్వీస్ రిజర్వాయర్, హౌసింగ్ బోర్డు కాలనీలో నిర్మిస్తున్న 1 వేయి 500 కిలోలీటర్ల సామర్థ్యం గల ఈ.ఎల్.ఎస్.ఆర్. నిర్మాణ పనులను ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పనులను నిర్దేశిత ప్రమాణాలు, నాణ్యతతో పాటు వేగవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. పనులలో జాప్యం లేకుండా అదనపు కార్మికులను సమీకరించి, శ్రామిక బలాన్ని పెంచి త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. అమృత్ 2.0 పథకం క్రింద చేపట్టిన పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన త్రాగునీటి సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు. అనంతరం నస్పూర్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల భావన సముదాయంలో గల జిల్లా అదనపు కలెక్టర్ ఛాంబర్ లో అధికారులు, ఎల్.పి.జి. డీలర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలకు ఎల్.పి.జి. గ్యాస్ సిలిండర్ల సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్యాస్ సరఫరాలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన కార్యాచరణ ప్రకారం వినియోగదారుల ఈ–కెవైసి ప్రక్రియను పూర్తి చేయాలని, నిర్ణీత గడువులోగా ప్రక్రియ పూర్తి చేసేలా వినియోగదారులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అర్జున్ సమాచారం
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక

# ఆట




# హైదరాబాద్ రంజీ జట్టు కెప్టెన్‌గా సిరాజ్



రంజీ ట్రోఫీ కొత్త సీజన్‌కు హైదరాబాద్ జట్టు కొత్త ఉత్సాహంతో సిద్ధమవుతోంది. భారత స్టార్ పేసర్ మహ్మద్ సిరాజ్‌కు జట్టు పగ్గాలు అప్పగించింది హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ). 2026–27 సీజన్‌లో హైదరాబాద్‌కు సిరాజ్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. చామా మిలింద్‌ను వైస్ కెప్టెన్‌గా ఎంపిక చేశారు. అక్టోబర్ 11 నుంచి రంజీ ట్రోఫీ ప్రారంభం కానుంది. తొలి మ్యాచ్‌లో త్రిపురతో హైదరాబాద్ తలపడనుంది. హైదరాబాద్ ఎలైట్ గ్రూప్–బిలో ఉంది. సౌరాష్ట్ర, కర్ణాటక, పంజాబ్, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, అసోం, త్రిపుర ఈ గ్రూపులో ఉన్నాయి. ఇటీవల శ్రీలంక పర్యటనలో సిరాజ్ ఆశించిన స్థాయిలో వేగం చూపలేకపోయాడు. సాధారణంగా గంటకు 140 కిలోమీటర్లకు పైగా వేగంతో బంతులు వేసే అతడు.. అక్కడ 120 కిలోమీటర్ల వేగంతో బౌలింగ్ చేశాడు. రెండు మ్యాచ్‌ల్లో 44 ఓవర్లు వేసి నాలుగు వికెట్లు తీసుకున్నాడు. రెండు నెలల విరామం తర్వాత నేరుగా మ్యాచ్ ఆడటంతో తన బౌలింగ్ లయ దెబ్బతిన్నట్లు సిరాజ్ తెలిపాడు. రన్‌అప్‌లో అడుగులు సరిగ్గా పడకపోవడంతో వేగం తగ్గిందని చెప్పాడు. దులీప్ ట్రోఫీ ఫైనల్లో మాత్రం సిరాజ్ తిరిగి లయ అందుకున్నాడు. శ్రీలంక నుంచి వచ్చిన కొన్నిరోజులకే చెన్నై మ్యాచ్ ఆడినా.. దేశం తరఫున ఆడేటప్పుడు సాకులు చెప్పకూడదని స్పష్టం చేశాడు. జట్టు కోసం పూర్తి స్థాయిలో కష్టపడటమే తనకు ముఖ్యమని చెప్పాడు. ఇప్పుడు హైదరాబాద్ కెప్టెన్‌గా సిరాజ్ ముందు మరో సవాలు ఉంది. నాయకత్వంతో పాటు బంతితోనూ సత్తా చాటేందుకు అతడికి రంజీ సీజన్ మంచి అవకాశం కానుంది.

# ట్రావిస్ హెడ్‌కు అలన్ బోర్డర్ మెడల్



ఆస్ట్రేలియా విధ్వంసకర ఓపెనర్ ట్రావిస్ హెడ్‌కు ప్రతిష్టాత్మక అవార్డ్ వరించింది. ఆస్ట్రేలియా అత్యున్నత పరుస్కారమైన అలన్ బోర్డర్ మెడల్‌ను వరుసగా రెండో ఏడాది కూడా ట్రావిస్ హెడ్ కైవసం చేసుకున్నాడు. బ్రిస్బేన్ వేదికగా జరిగిన క్రికెట్ ఆస్ట్రేలియా అవార్డుల కార్యక్రమంలో దిగ్గజ కెప్టెన్ అలన్ బోర్డర్ చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని ఈ సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆటగాడు అందుకున్నాడు. దాంతో వరుసగా రెండో ఏడాది అలెన్ బోర్డర్ మెడల్ అందుకున్న ఐదో ఆసీస్ ప్లేయర్‌గా నిలిచాడు. ఈ క్రమంలో ఆస్ట్రేలియా దిగ్గజ ఆటగాళ్లు అయిన రికీ పాంటింగ్, మైఖేల్ క్లార్క్, డేవిడ్ వార్నర్, షేన్ వాట్సన్ సరసన చేరాడు. ఈ ప్రతిష్టాత్మక అవార్డు కోసం జరిగిన ఓటింగ్‌లో ట్రావిస్ హెడ్ కేవలం ఒక్క ఓటు తేడాతో గెలుపొందడం గమనార్హం. తన సహచర ఆటగాడు, ఆస్ట్రేలియా వికెట్ కీపర్ బ్యాటర్ అలెక్స్ క్యారీ 152 ఓట్లతో రెండో స్థానంలో నిలిచి తృటిలో ఈ ప్రతిష్టాత్మక అవార్డును కోల్పోయాడు. ఫాస్ట్ బౌలర్ మిచెల్ స్టార్క్ 150 ఓట్లతో మూడో స్థానంలో నిలిచాడు. 2025 జనవరి 29 నుంచి 2026 జనవరి 8 వరకు ఉన్న ఓటింగ్ వ్యవధిలో ట్రావిస్ హెడ్ అద్భుత ప్రదర్శన కనబరిచాడు. గతేడాది ఆస్ట్రేలియా తరఫున మూడు ఫార్మాట్లలో 30 మ్యాచ్‌లు ఆడిన ట్రావిస్ హెడ్.. 1,437 పరుగులు సాధించి ఆసీస్ తరఫున టాప్ రన్ స్కోరర్‌గా నిలిచాడు. ముఖ్యంగా యాషెస్ సిరీస్‌లో మూడు సెంచరీలతో ఆసీస్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఇదే కార్యక్రమంలో షేన్ వాట్సన్ టెస్ట్ ప్లేయర్ ఆఫ్ ది ఇయర్‌గా మిచెల్ స్టార్క్, వన్డే ప్లేయర్ ఆఫ్ ది ఇయర్‌గా మిచెల్ మార్ష్, టీ20 ప్లేయర్ ఆఫ్ ది ఇయర్‌గా టిమ్ డేవిడ్ అవార్డులు అందుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ట్రావిస్ హెడ్.. అలన్ బోర్డర్ సమక్షంలో వరుసగా రెండోసారి ఈ మెడల్ అందుకోవడం సంతోషంగా ఉందని చెప్పాడు. ఇది తనకు దక్కిన గొప్ప గౌరవమని పేర్కొన్నాడు. అప్‌కమింగ్ బోర్డర్–గవాస్కర్ ట్రోఫీ, వన్డే ప్రపంచకప్‌లపైనే తన పూర్తి దృష్టి ఉందని స్పష్టం చేశాడు.

Printed, Published and Owned by LINGAM RAJAIAH, and Printed at Vijaya Lakshmi Printing Press , H.No.12-180, Gouthaminagar,Mancheria, Mancherial Telangana-504208, and Published at H.No.12-180, Gouthaminagar,Mancheria,Mancherial Telangana-504208. Editor: LINGAM RAJAIAH. PRGI. No. TGTEL/25/A5314, lingamrajaiahmncl@gmail.com,8121319896.

# తుఫాను ప్రభావంతో కూలిన ఇంటి గోడ.. తప్పిన పెను ప్రమాదం

**చింతపల్లి, /అరకులోయ**

బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాను ప్రభావంతో అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండలంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఓ ఇంటి గోడ కూలిపోయింది. ఈ ఘటనలో పెను ప్రమాదం తప్పింది.చౌడుపల్లి పంచాయతీ పరిధిలోని గేర్రిలగడ్డ గ్రామానికి చెందిన బురిడీ నాగేష్.ఇంటి గోడ గురువారం తెల్లవారుజామున సుమారు 4 గంటల సమయంలో కూలిపోయింది. కుటుంబ సభ్యులు నిద్రిస్తున్న సమయంలో గోడ ఒక్కసారిగా కూలి బయటివైపు పడటంతో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు.గోడ ఇంటి లోపలివైపు కూలి ఉంటే ప్రాణనష్టం జరిగే అవకాశం ఉండేదని కుటుంబ సభ్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు ఉదయాన్నే బాలరాజు ఇంటికి వెళ్లి పరిస్థితిని పరిశీలించారు. ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. మరియు చౌడు పల్లి పంచాయతీ సత్యవారం పాత వీధి గ్రామంలో గేమెలి వెంకటరావు ఇల్లు గోడ కూడా కూలిపోయింది ఈ ఇల్లు దెబ్బతినడంతో ప్రభుత్వం, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని ఆదివాసీ గిరిజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి సాగిన చిరంజీవి కోరారు.ఈ సందర్భంగా పీసా కమిటీ సభ్యులు జి. అప్పలస్వామి, బి. రఘురాం. బురిడీ నాగేష్ కుటుంబాన్ని పరామర్శించి, ఇంటి నష్టాన్ని అధికారులు పరిశీలించి వెంటనే నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# సీహెచ్‌డబ్ల్యూగా పనిచేస్తున్న మహిళ అనారోగ్యంతో మృతి

**చింతపల్లి,/అరకులోయ**

గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న సీహెచ్‌డబ్ల్యూగా పనిచేస్తున్న తగ్గి మంగకుమారి గురువారం ఉదయం 10 గంటలకు మృతి చెందారు.అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండలం లోతుగడ్డ పంచాయతీ పరిధిలోని బందబయలు గ్రామానికి చెందిన తగ్గి మంగకుమారి, లోతుగడ్డ పిహెచ్సి బందబయలు గ్రామంలో సీహెచ్‌డబ్ల్యూగా విధులు నిర్వహిస్తున్నారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె గురువారం తుదిశ్వాస విడిచారు. ఆమెకు భర్త సోమలింగం, ఇద్దరు పిల్లలు ఉన్నారు.మంగకుమారి మృతితో కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు విషాదంలో మునిగిపోయారు. ఈ ఘటనపై ఆదివాసీ గిరిజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి సాగిన చిరంజీవిగ్ర్భాంతి వ్యక్తం చేశారు. మృతురాలి కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం, మంగకుమారి అంత్యక్రియలు శుక్రవారం (సెప్టెంబర్ 25) ఉదయం 9:30 గంటలకు బందబైలు గ్రామంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. బంధువులు, స్నేహితులు, గ్రామస్తులు సకాలంలో హాజరై అంత్యక్రియల్లో పాల్గొనాలని కుటుంబ సభ్యులు కోరారు.

# ఎస్సై, కానిస్టేబుల్, పోలీస్ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేయాలి

**చిట్వేలి**

ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖలో ఖాళీగా ఉన్న 11,000 ఎస్సై, కానిస్టేబుల్ పోస్టులతో పాటు ఇతర పోలీస్ పోస్టులకు తక్షణమే నోటిఫికేషన్లు విడుదల చేసి భర్తీ చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య రాష్ట్ర నాయకులు దార్ల రాజశేఖర్ డిమాండ్ చేశారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి పిలుపు మేరకు రైల్వే కోడూరు డిప్యూటీ తహసిల్దార్ సుధీర్ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ రాష్ట్రంలో వేలాది మంది నిరుద్యోగ యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూస్తున్నారని తెలిపారు. పోలీస్ శాఖలో ఖాళీగా ఉన్న 11,000 ఎస్సై, కానిస్టేబుల్ పోస్టులకు వెంటనే నోటిఫికేషన్ విడుదల చేసి నియామక ప్రక్రియను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. పోలీస్ శాఖలో ఖాళీగా ఉన్న ఇతర పోస్టులను కూడా గుర్తించి, నోటిఫికేషన్లు విడుదల చేసి భర్తీ చేయాలని కోరారు. సంవత్సరాల తరబడి ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు వయోపరిమితి సమస్యలు ఎదురవుతున్నందున ప్రభుత్వం తక్షణమే స్పందించి తగిన న్యాయం చేయాలని అన్నారు. నిరుద్యోగ యువతకు ఇచ్చిన ఉద్యోగ హామీలను అమలు చేసి, పోలీస్ శాఖలో ఖాళీ పోస్టులను భర్తీ చేయడం ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని బూర వాసు డిమాండ్ చేశారు. 11,000 ఎస్సై, కానిస్టేబుల్ పోస్టులతో పాటు ఇతర పోలీస్ పోస్టులకు నోటిఫికేషన్లు విడుదల చేసి భర్తీ చేసే వరకు ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువత పక్షాన ఉద్యమాలను కొనసాగిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకొండ సుధీర్, పాలతోటి ప్రకాష్, జంగిటి పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు.

# పాఠశాలలకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ

**చిట్వేలి**

సెప్టెంబర్ నెల 25న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం (డి వార్మింగ్ డే) నిర్వహించనున్న నేపథ్యంలో చిట్వేలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. చిట్వేది ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఎం. శివప్రసాద్ గౌడ్ ఆదేశాల మేరకు చిట్వేలి మండలంలోని 13 సచివాలయాల పరిధిలో పనిచేస్తున్న ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలు ఆయా పాఠశాలలను సందర్శించి ప్రధానోపాధ్యాయులకు ఆల్బెండజోల్ మాత్రలను అందజేశారు. విద్యార్థుల్లో నులిపురుగుల సమస్యను నివారించడం, ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వైద్య సిబ్బంది తెలిపారు. చిట్వేలి పిఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు సోఫియా కు ఆల్బెండజోల్ మాత్రలను అందజేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ ఇస్మాయిల్ బాషా, ఎంఎల్‌హెచ్‌పీ కల్పన, ఏఎన్ఎంలు మరియా రాణి, కృష్ణవేణి, ఆశా కార్యకర్తలు లక్ష్మీదేవి, కన్యాకుమారి పాల్గొన్నారు.

# పల్నాడు ఎస్పీగా జగదీష్ ఆదహళ్లి బాధ్యతల స్వీకరణ

**నరసరావుపేట:**

పల్నాడు జిల్లా నూతన ఎస్పీగా జగదీష్ ఆదహళ్లి గురువారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు, సిబ్బంది ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎస్పీ సిబ్బందితో పరిచయ కార్యక్రమం నిర్వహించి జిల్లాలో శాంతిభద్రతల పరిస్థితి, పోలీసు శాఖ పనితీరుపై వివరాలు తెలుసుకున్నారు. ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించడం, శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణకు ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. పోలీసు అధికారులు, సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించి ప్రజల నమ్మకాన్ని మరింత పెంపొందించాలని సూచించారు.

# గంజాయి అక్రమ రవాణా కేసులో నిందితుడి ఆస్తుల జప్తు

**భద్రాద్రి కొత్తగూడెం**

ప్రభుత్వం నిషేధించిన గంజాయిని అక్రమంగా కొనుగోలు చేసి రవాణా చేస్తూ పట్టుబడిన నిందితుడి ఆస్తులను, అతని భార్య బ్యాంక్ ఖాతాను ఫైనాన్షియల్ ఇన్వెస్టిగేషన్‌లో భాగంగా జప్తు చేసినట్లు ఏడూళ్ల బయ్యారం సీఐ వెంకటేశ్వరరావు తెలిపారు.తేదీ 28.08.2025న ఏడూళ్ల బయ్యారం పోలీస్ స్టేషన్‌లో నమోదైన అతీ.ఔనీ.136/2025, జ/ావఞ 8(అ) తీ/లి 20(ఎ)(తితి)(అ), 27(ం), 29 నీట ఔఞఖూ ఒఞబి–1985 కేసులో నిందితుడు పల్లపు రఘు అక్రమ గంజాయి రవాణా ద్వారా సంపాదించినట్లు గుర్తించిన ఆస్తులపై ఆర్థిక దర్యాప్తు చేపట్టారు.

# ఆర్టీసీ కార్యాలయంలో ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**తిరుపతి**

ఆర్టీసీ కార్యాలయంలో చీఫ్ సెక్యూరిటీ ఇన్స్పెక్టర్ సి.ఎస్. వర్మ ఆత్మహత్య కలకలం రేపింది. డీపీటీవో (ఆఖూ) కార్యాలయంలో ఫ్యాన్కు ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడినట్లు తోటి ఉద్యోగులు గుర్తించారు. ఉద్యోగి బదిలీ విషయంలో లంచం డిమాండ్ చేశారనే ఆరోపణలపై మూడు నెలల క్రితం వర్మను ఉన్నతాధికారులు సస్పెండ్ చేసారు. మృతుడు వచ్చే ఏడాది ఏప్రిల్ లో రిటైర్ కానున్నాడు. విధులు నిర్వహించిన తన చాంబర్ లో ఫ్యాన్ కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈస్ట్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు.

# మార్వాడీ సేవా సమాజ్ గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్ మంత్రి శ్రీధర్ బాబు

కోఠిలోని అస్మాత్‌గంజ్‌లో మార్వాడీ సేవా సమాజ్ ఆధ్వర్యంలో గత 98 ఏళ్లుగా నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు , ఆల్ ఇండియా ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ ఛైర్మన్ మధు యాష్కీ గౌడ్ , వీ.హెచ్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణనాథుని భక్తి పాటలక ప్రభుత్వ సలహాదారుడు వీ. హనుమంతరావు భక్తులతో కలిసి నృత్యం చేశారు. ముంబైలో ప్రసిద్ధి చెందిన లాల్‌బాగ్చా రాజా గణేశుడి తరహాలో నారాయణ్ లోయ ఆధ్వర్యంలో అస్మాత్‌గంజ్‌లో గణనాథుడిని ఘనంగా ప్రతిష్ఠించి ఉత్సవాలను నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తి, ఆధ్యాత్మికతతో పాటు ప్రజల్లో ఐక్యత, సోదరభావాన్ని పెంపొందించేలా కొనసాగాలని ఆకాంక్షించారు. సమాజ శ్రేయస్సు కోసం భక్తి శ్రద్ధలతో ఘననాథుడిని భక్తి శ్రద్ధలతో పూజిస్తున్నారని పేర్కొన్నారు. దాదాపు శతాబ్ద కాలంగా సంప్రదాయాన్ని కొనసాగిస్తూ ఉత్సవాలను నిర్వహిస్తున్న మార్వాడీ సేవా సమాజ్ నిర్వాహకులను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా మండపంలో ప్రత్యేకంగా 12 జ్యోతిర్లింగాలను ఏర్పాటు చేశారు. అలాగే భగవాన్ రాందేవ్ బాబా జీవిత చరిత్రపై వీడియో డాక్యుమెంటరీని ప్రదర్శిస్తున్నారు. భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతితో పాటు చారిత్రక, సాంస్కృతిక అంశాలను పరిచయం చేసేలా నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు మధు యాష్కీ , వి.హెచ్ లతో కలిసి శ్రీధర్ బాబు ఆ డాక్యుమెంటరీని వీక్షించారు.

# డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపరెందుకు..?

**అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా స్పందన కరువు**

**మురుగునీటితో కాలనీవాసుల అవస్థలు.. తక్షణమే పరిష్కరించాలని డిమాండ్**

**సి. బెళగల్,**

మండల కేంద్రంలోని మాలగేరిలో డ్రైనేజీ సమస్య ఏళ్లుగా వేధిస్తున్నా అధికారులు శాశ్వత పరిష్కారం చూపడం లేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మురుగునీరు వెళ్లేందుకు సరైన కాలువ వ్యవస్థ లేకపోవడంతో మురుగునీరు రోడ్డుపైకి చేరి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామనితెలిపారు.మురుగునీరు రోడ్లపై నిలిచిపోవడంతో కాలనీలో అపరిశుభ్ర వాతావరణం నెలకొంటోందని, నిత్యం రాకపోకలు సాగించే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కాలనీవాసులు పేర్కొన్నారు. ముఖ్యంగా వర్షాలు కురిసిన సమయంలో పరిస్థితి మరింత అధ్వానంగా మారుతోందని తెలిపారు.ఈ సమస్యపై పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లామని, సమస్యను పరిశీలించి శాశ్వత పరిష్కారం చూపాలని కోరామని మాల మహానాడు జిల్లా నాయకుడు మునిస్వామి తెలిపారు. స్థానిక అధికారులను సంప్రదించడంతో పాటు జిల్లా అధికారులను సైతం కలిసి సమస్యను వివరించి వినతులు అందించినప్పటికీ ఇప్పటివరకు ఫలితం కనిపించలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్నిసార్లు విన్నవించినా సమస్య పరిష్కారం కాకపోవడానికి కారణమేంటి? సమస్య పరిష్కారానికి అధికారులు ఎలాంటి చర్యలు తీసుకున్నారు? డ్రైనేజీ నిర్మాణానికి నిధులు కేటాయించారా? కేటాయించి ఉంటే పనులు ఎప్పుడు ప్రారంభిస్తారు? అనే ప్రశ్నలు కాలనీవాసుల నుంచి వ్యక్తమవుతున్నాయి.ఇప్పటికైనా అధికారులు స్పందించి మాలగేరిలో డ్రైనేజీ సమస్యను క్షేత్రస్థాయిలో పరిశీలించి, మురుగునీరు రోడ్లపైకి రాకుండా శాశ్వత డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు. సమస్యను ఇకపై కూడా నిర్లక్ష్యం చేస్తే ప్రజల ఇబ్బందులు మరింత పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు.

# లక్కీడ్రాలో 11 కేజీల లడ్డును దక్కించుకున్న గుంటి మి ను శ్రీ శివ సాగర్

**వనపర్తివనపర్తి**

జిల్లా కేంద్రంలోని 9వ వార్డు పరిధిలో ఉన్న మర్రికుంట శ్రీయబ్బ ఆంజనేయ స్వామి ఆలయంలో శ్రీ వినాయకుని లడ్డు లక్కీ డ్రిప్ ద్వారా 11 కేజీల లడ్డును 100 రూపాయలు లక్కీ టికెట్ ద్వారా గుంటి మీా ను శ్రీ శివ సాగర్ పవిత్రమైన వినాయకుని లడ్డూ దక్కించుకున్నారు.వనపర్తి జిల్లా ప్రముఖ కాంగ్రెస్ పార్టీ నాయకులు చీర్ల జనార్ధన్ సాగర్ మేనకోడలు మీా ను శివసాగర్ మర్రికుంట వినాయ స్వామి లడ్డు లక్కీ డ్రా దక్కించుకోవడం వల్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చీర్ల ఆంజనేయులు చెట్ల రాములు సత్యం చీర్ల సుధాకర్ గుంటి సుధాకర్ గుంటి మహేష్.ఈ కార్యక్రమంలో చీర్ల ఆంజనేయులు చెట్ల రాములు సత్యం చీర్ల సుధాకర్ గుంటి సుధాకర్ గుంటి మహేష్.గణేష్ కమిటీ సభ్యులు ప్రజలు పాల్గొన్నారు

# హయత్‌నగర్‌లో కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్ కలకలం:

**హైదరాబాద్**

హయత్‌నగర్‌లోని అల్లం–వెల్లుల్లి పేస్ట్ తయారీ యూనిట్‌పై ఎల్బీనగర్, హయత్‌నగర్ పోలీసులు సంయుక్తంగా దాడి చేశారు. అపరిశుభ్ర పరిస్థితుల్లో తయారవుతున్నట్లు అనుమానిస్తున్న సుమారు 730 కిలోల కల్తీ పేస్ట్‌తో పాటు గుర్తుతెలియని ద్రావణం, ఫుడ్ కలర్‌ను స్వాధీనం చేసుకున్నారు.ఈ వ్యవహారంలో ఒకరిని అదుపులోకి తీసుకుని హయత్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. పేస్ట్ తయారీలో స్వాధీనం చేసుకున్న ద్రావణం, ఫుడ్ కలర్ వినియోగంపై దర్యాప్తు కొనసాగుతోంది.

# రాజవొమ్మంగిలో సైక్లోన్ ప్రభావం

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**గొల్లపూడి పెద్దిరాజు**

**రాజవొమ్మంగి**

సైక్లోన్ ప్రభావంతో రాజవొమ్మంగి మండలంలో రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తుండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏపీఐఐసీ డైరెక్టర్, రాజవొమ్మంగి మండల టీడీపీ అధ్యక్షుడు గొల్లపూడి పెద్దిరాజు సూచించారు.భారీ వర్షాల కారణంగా వాగులు, కాలువల్లో నీటి ప్రవాహం పెరిగే అవకాశం ఉన్నందున వాటిని దాటే సమయంలో ప్రజలు జాగ్రత్తలు పాటించాలని కోరారు. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు వాగులు, కాలువల సమీపానికి వెళ్లకుండా చూడాలన్నారు.ఈదురుగాలుల నేపథ్యంలో విద్యుత్ స్తంభాలు, తీగలు తెగిపడే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లకు దూరంగా ఉండాలని, చెట్ల కింద నిలబడవద్దని తెలిపారు.పాత ఇళ్లు, శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో నివసించే వారు వర్షాలు, గాలుల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని కోరారు. అత్యవసర పరిస్థితుల్లో సంబంధిత అధికారులకు సమాచారం అందించి ప్రజలు జాగ్రత్తలు పాటించాలని గొల్లపూడి పెద్దిరాజు సూచించారు.

# ఏపీలో వాన బీభత్సం..

**పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు**

**విజయవాడ,**

బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాల్లో వర్షం దంచికొడుతోంది. ప్రధానంగా ఉత్తరాంధ్ర ప్రాంతం ఈ వర్షాలకు అతలాకుతలమైంది. వాగులు, వంకలు, చెరువులు పొంగిపొర్లుతున్నాయి. దీంతో అనేక ప్రాంతాల్లో జనజీవనం పూర్తిగా స్తంభించిపోయింది.ఈ క్రమంలో రాష్ట్రంలో వర్షపాత వివరాలను రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్‌డీఎంఏ) మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ సోషల్ మీడియా వేదిక ద్వారా వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. బుధవారం ఉదయం 8:30 నుంచి గురువారం ఉదయం 7:00 గంటల మధ్య రాష్ట్రంలోని 80 ప్రాంతాల్లో 100 మిల్లీమీటర్లకు పైగా వర్షపాతం నమోదైంది. అత్యధికంగా విశాఖపట్నం రూరల్ పరిధిలోని తులసినగర్‌లో 236 మి.మీ. రికార్డు స్థాయి వర్షపాతం నమోదైంది. మధురవాడలో 218 మి.మీ., ఎండాడలో 210 మి.మీ., సీతమ్మధారలో 205 మి.మీ. చొప్పున వర్షం కురియడంతో విశాఖ నగరం జలమయమైంది.తీవ్ర వాయుగుండం నిన్న రాత్రి 11 గంటల నుంచి ఒంటి గంట మధ్య కళింగపట్నం సమీపంలో తీరం దాటింది. దీని ప్రభావం మరో 12 గంటల పాటు కొనసాగి, ఆ తర్వాత క్రమంగా బలహీనపడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు.ఈ నేపథ్యంలో ప్రజలు, ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల నివాసితులు మరో 48 గంటల పాటు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ జిల్లాల్లోని పలు చోట్ల ఈరోజు కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించారు.

**జిల్లాల కలెక్టర్లకు కీలక ఆదేశాలు జారీ చేసిన చంద్రబాబు**

ఏపీలో తీవ్ర వాయుగుండం కారణంగా భారీ వర్షాల నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. వరద ప్రభావిత జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో ఆయన అత్యవసర టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి సహాయక చర్యలు, ముందస్తు ప్రాణ నష్ట నివారణ చర్యలపై స్పష్టమైన దిశానిర్దేశం చేశారు.వాతావరణం పూర్తిగా అనుకూలించి వర్షాలు తగ్గుముఖం పట్టే వరకు ఏ ఒక్క అధికారి కూడా అశ్రద్ధ వహించకూడదని సూచించారు. జలాశయాలు, నదుల్లో పెరుగుతున్న నీటిమట్టాలను, ఇన్–ఫ్లోలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ లోతట్టు ప్రాంత ప్రజలను ముందుగానే పునరావాస కేంద్రాలకు తరలించాలని స్పష్టం చేశారు. ఎక్కడా ప్రాణ, ఆస్తి నష్టం సంభవించకుండా ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాల్సిన బాధ్యత అధికారులదేనని తేల్చి చెప్పారు.వరద ముంపునకు గురైన బాధితులకు నాణ్యమైన ఆహారం, మంచినీరు, అత్యవసర వైద్య సదుపాయాలు మరియు మందులు నిరంతరం అందుబాటులో ఉంచాలన్నారు. ఈదురు గాలుల వల్ల చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగితే తక్షణమే పునరుద్ధరణ పనులు చేపట్టి విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా చూడాలని ఆదేశించారు. అంతేకాకుండా, వర్షాలు తగ్గిన వెంటనే పంట నష్టంపై కచ్చితమైన అంచనాలు రూపొందించి నష్టపోయిన ప్రతి రైతుకూ ప్రభుత్వం అండగా నిలుస్తుందనే నమ్మకం కలిగించాలని కలెక్టర్లకు తేల్చి చెప్పారు.

**పలు విమానాల దారి మళ్లింపు**

తీవ్ర వాయుగుండం తీరం దాటడంతో ఉత్తరాంధ్రను భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. సముద్రం అల్లకల్లోలంగా మారింది. మరోవైపు భారీ వర్షాలు, ప్రతికూల వాతావరణం కారణంగా ఏపీలోని ప్రధాన విమానాశ్రయాలలో విమాన రాకపోకలకు తీవ్ర విఘాతం ఏర్పడింది. రన్‌వేలపై భారీగా నీరు చేరడం, దట్టమైన మేఘాలు ఆవరించడంతో విమానాశ్రయ అధికారులు పలు సర్వీసులను దారి మళ్లించడంతో పాటు మరికొన్నింటిని రద్దు చేశారు.విశాఖపట్నం నుంచి విజయవాడ వెళ్లాల్సిన ఇండిగో విమానాన్ని హైదరాబాద్‌లోని శంషాబాద్ విమానాశ్రయానికి దారి మళ్లించగా, హైదరాబాద్ నుంచి రాజమహేంద్రవరం వెళ్లాల్సిన స్టార్ ఎయిర్‌లైన్స్ విమానాన్ని బెంగళూరుకు మళ్లించారు. వాతావరణ పరిణామాలు అనుకూలించని దృష్ట్యా ప్రయాణికులు తమ విమాన సమయాలు, రాకపోకల తాజా సమాచారాన్ని ఆయా ఎయిర్‌లైన్స్ సంస్థల ద్వారా ముందస్తుగా సరిచూసుకోవాలని విమానాశ్రయ అధికారులు విజ్ఞప్తి చేశారు.

**విశాఖలో ప్రధాన రహదారుల జలమయం**

బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం కళింగపట్నం వద్ద తీరం దాటింది. దాని ప్రభావంతో ఉత్తరాంధ్ర జిల్లాల్లో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. ఈ వేకువజాము నుంచి పడుతున్న వర్షాలకు విశాఖపట్నం నగరం జలదిగ్బంధంలో చిక్కుకోగా, రికార్డు స్థాయిలో 24 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. విశాఖ ఎయిర్‌పోర్టు రన్‌వే పరిసరాల్లో 18 సెం.మీ, కాకినాడ, విజయనగరంలో 13 సెం.మీ, కళింగపట్నం, తునిల్లో 5 సెం.మీ మేర వర్షపాతం రికార్డయింది.విశాఖలోని ప్రధాన రహదారులు జలమయం కావడంతో ట్రాఫిక్ తీవ్రంగా స్తంభించింది. డ్రైనేజీలు పొంగిపొర్లి లోతట్టు ప్రాంతాలు నీటమునిగాయి. వాయుగుండం తీరం దాటినప్పటికీ భూభాగంపై ప్రభావం కొనసాగుతుండటంతో రాగల కొన్ని గంటల్లో ఉత్తరాంధ్రలో మరింత భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరించింది. జీవీఎంసీ, విపత్తు నిర్వహణ బృందాలు సహాయక చర్యలు చేపడుతుండగా, ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని అధికారులు సూచించారు ఇవాళ శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి జిల్లాలకు రెడ్ అలర్ట్ చేసింది వాతావరణ శాఖ. విశాఖ, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, నంద్యాల, కర్నూలు, అనంతపురం జిల్లాకు ఎల్లో అలర్ట్ జారీచేసింది. గురువారం అల్లూరి, ఏలూరు జిల్లాలకు రెడ్ అలెర్ట్, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ, పార్వతీపురం మన్యం, విశాఖ, అనకాపల్లి జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కాకినాడ, ఎన్టీఆర్, కృష్ణా, పల్నాడు, గుంటూరు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఈ నెల 25న అల్లూరి, ఏలూరు, ఎన్టీఆర్ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

**తెలంగాణలో వాతావరణం**

తీవ్ర వాయుగుండం ప్రభావం తెలంగాణపై కూడా కనిపిస్తుంది. బుధవారం అతి భారీ వర్షాలు, గురు, శుక్రవారాల్లో అతి నుంచి అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ఇవాళ వరంగల్, ఖమ్మం జిల్లాలతో పాటు పెద్దపల్లి, సూర్యాపేట జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, మహబూబ్‌నగర్‌తో పాటు నిజామాబాద్, నల్గొండ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది.

# స్టీల్ ప్లాంట్‌లో అత్యంత భారీ భద్రతా లోపం

**విశాఖపట్టణం**

విశాఖపట్నం ప్రతిష్ఠాత్మక స్టీల్ ప్లాంట్‌లో అత్యంత భారీ భద్రతా లోపం బయటపడింది. ఏకంగా నకిలీ ఐడెంటిటీ కార్డులు సృష్టించి, ప్లాంట్‌లో పనిచేస్తున్న నిజమైన ఉద్యోగుల్లా లోపలికి ప్రవేశిస్తూ విలువైన కాపర్ వైర్లను చోరీ చేస్తున్న ఒక కిలాడీ ముఠా గుట్టును పోలీసులు రట్టు చేశారు. సీఐఎస్ఎఫ్ బలగాల కళ్లుగప్పి ఈ తరహా చోరీలకు పాల్పడుతుండటం సంచలనం సృష్టిస్తోంది.స్టీల్ ప్లాంట్ ఆవరణ నుంచి ఏకంగా 300 కేజీల బరువైన విలువైన కాపర్‌ను గుట్టుచప్పుడు కాకుండా బయటకు తరలించేందుకు ప్రయత్నిస్తుండగా, భద్రతా సిబ్బంది , పోలీసులు అప్రమత్తమై ఈ ముఠాను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. నిందితుల నుంచి చోరీ చేసిన భారీ కాపర్ మెటీరియల్‌తో పాటు, దొంగతనాలకు ఉపయోగించిన వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు విశాఖ మీడియా వర్గాలు వెల్లడించాయి.పోలీసుల ప్రాథమిక విచారణలో ఈ దొంగతల వెనుక నడుస్తున్న మైండ్ గేమ్‌ను చూసి అధికారులు సైతం విస్తుపోయారు. స్టీల్ ప్లాంట్‌లో ప్రస్తుతం పనిచేస్తున్న అసలైన ఉద్యోగుల ఐడీ కార్డులను సేకరించి, వాటిపై ఉన్న ఫోటోలు, వివరాలను మార్ఫింగ్ చేశారు. అంతేకాకుండా, ప్లాంట్ బందోబస్తు చూసే సీఐఎస్ఎఫ్ అధికారులకు చెందిన నకిలీ రబ్బర్ స్టాంపులను ప్రత్యేకంగా తయారు చేసి, అసలైన వాటిని తలపించేలా ఫేక్ ఐడీ కార్డులను రూపొందించినట్లు తేలింది.ఈ ఘరానా చోరీలకు పాల్పడుతున్న ఏడుగురు సభ్యుల ముఠాను పోలీసులు అధికారికంగా అరెస్టు చేశారు. అరెస్టయిన వారిని పైడిపాటి వెంకట భార్గవ్, పోతిన శ్రీకాంత్, ఇసుకపల్లి నాగేంద్ర వర్మ, గర్తియ రవి శంకర్, బంగారు సతీష్ కుమార్, ఇసుకపల్లి వంశీ, నవాబు యువరాజుగా గుర్తించారు. వీరంతా ఒక పథకం ప్రకారం ప్లాంట్‌లోని వివిధ విభాగాల వివరాలను సేకరించి, నిత్యం లోపలికి వెళ్లి విలువైన వస్తువులను కొల్లగొడుతున్నట్లు విచారణలో అంగీకరించారు. భద్రతకు పర్యాయపదంగా భావించే విశాఖ స్టీల్ ప్లాంట్‌లోకి నకిలీ ఐడీ కార్డులతో ప్రవేశించి రోజువారీగా దొంగతనాలు చేయడంపై ఉన్నతాధికారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతర్గతంగా ఎవరికైనా ఈ ముఠాతో సంబంధాలు ఉన్నాయా అనే కోణంలో కూడా పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. స్టీల్ ప్లాంట్ లోపల తనిఖీ వ్యవస్థను మరింత కఠినతరం చేయాలని నిర్ణయించారు.

# గురుకులం నుంచి విద్యార్థినుల పరార్: టీసీ ఇచ్చి పంపించిన ప్రిన్సిపాల్

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల హాస్టల్ నుంచి ఇద్దరు విద్యార్థినులు అర్ధరాత్రి గోడ దూకి పారిపోయిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చి తీవ్ర కలకలం రేపుతోంది. కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న ఇద్దరు విద్యార్థినులు ఈ నెల 22వ తేదీ రాత్రి సమయంలో హాస్టల్ ప్రహరీ గోడ దూకి బయటకు వెళ్లిపోయారు. రాత్రి వేళ రోడ్డుపై ఒంటరిగా నడుచుకుంటూ వెళ్తున్న వారిని గమనించిన స్థానికులు అనుమానంతో ఆపి ప్రశ్నించగా, తాము గురుకుల విద్యార్థినులమని వెల్లడించారు. దీంతో స్థానికులు వెంటనే అప్రమత్తమై గురుకుల సిబ్బందికి సమాచారం అందించి, ఆ విద్యార్థినులను సురక్షితంగా వారికి అప్పగించారు.అయితే, విద్యార్థినులు అర్ధరాత్రి వేళ అంతటి సాహసం చేసి గోడ దూకి ఎందుకు పారిపోవాల్సి వచ్చిందనే దానిపై సమగ్ర విచారణ జరపాల్సింది పోయి, యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించిందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మరుసటి రోజే ఆ విద్యార్థినుల తల్లిదండ్రులను కళాశాలకు పిలిపించిన ప్రిన్సిపాల్, ఇద్దరు విద్యార్థినులకు టీసీలు ఇచ్చి నేరుగా ఇంటికి పంపించినట్లు సమాచారం. కాగా, ఇదే కళాశాలలో గత జూన్ 25న కూడా ఒక ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని ప్రహరీ గోడ దూకి పారిపోయిన ఘటన చోటుచేసుకుంది. స్వల్ప వ్యవధిలోనే వరుసగా ఇలాంటి ఘటనలు పునరావృతం కావడంపై విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానికుల్లో తీవ్ర సందేహాలు, ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. హాస్టల్‌లో విద్యార్థినులపై ఏమైనా ఒత్తిళ్లు, వేధింపులు ఉన్నాయా లేదా వసతులు సరిగ్గా లేకపోవడమే కారణమా అనే కోణంలో ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# హైదరాబాద్ - బ్రస్సెల్స్ ఎయిర్‌పోర్టుల మధ్య కీలక కార్గో ఒప్పందం

:

అంతర్జాతీయ ఎయిర్ కార్గో రంగంలో తెలంగాణ రాజధాని హైదరాబాద్ మరో కీలక మైలురాయిని అధిగమించింది. జీఎమ్మార్ హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం లిమిటెడ్ (జీహెచ్ఐఏఎల్), యూరప్‌లోని ప్రముఖ విమానయాన కేంద్రమైన బ్రస్సెల్స్ ఎయిర్‌పోర్టుతో వ్యూహాత్మక భాగస్వామ్య ఒప్పందాన్ని కుదుర్చుకుంది. శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో గురువారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఇరు సంస్థల ఉన్నతాధికారులు అధికారికంగా ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ద్వారా హైదరాబాద్ మరియు యూరప్‌ల మధ్య కార్గో నెట్‌వర్క్ మరింత పటిష్టం కావడంతో పాటు, అంతర్జాతీయ విపణిలో హైదరాబాద్ విమానాశ్రయం అగ్రగామి లాజిస్టిక్స్ కేంద్రంగా నిలవనుంది.ఈ భాగస్వామ్యం ఫలితంగా హైదరాబాద్‌తో పాటు చుట్టుపక్కల దక్షిణాది రాష్ట్రాల నుంచి యూరప్ మార్కెట్లకు సరుకు రవాణా ఎంతో సులభతరం, వేగవంతం కానుంది. ప్రపంచ ఫార్మా రాజధానిగా, వ్యాక్సిన్ హబ్‌గా గుర్తింపు పొందిన హైదరాబాద్




నుంచి యూరోపియన్ దేశాలకు పెద్ద ఎత్తున ఎగుమతి అయ్యే జీవరక్షక ఔషధాలు, టీకాలు, బయోటెక్నాలజీ ఉత్పత్తుల రవాణాకు ఈ ఒప్పందం ఒక బలమైన రవాణా కారిడార్‌ను ఏర్పాటు చేస్తుంది. అలాగే నిర్దిష్ట ఉష్ణోగ్రతల్లో మాత్రమే రవాణా చేయాల్సిన శీతల గిడ్డంగి (కోల్డ్ చైన్) ఆధారిత ఫార్మా ఉత్పత్తులు, పాడైపోయే వ్యవసాయ, ఉద్యానవన పంటల ఎగుమతులకు అవసరమైన ఆధునిక మౌలిక వసతులు, సమన్వయ ప్రక్రియలు ఈ భాగస్వామ్యంతో అందుబాటులోకి వస్తాయి.యూరోపియన్ యూనియన్‌కు కీలక లాజిస్టిక్స్ గేట్‌వేగా ఉన్న బ్రస్సెల్స్ విమానాశ్రయం కార్గో నిర్వహణలో అత్యాధునిక ప్రమాణాలను కలిగి ఉంది. ఈ మైత్రితో ఇరు విమానాశ్రయాల మధ్య ప్రత్యేక కార్గో విమానాల రాకపోకలకు మార్గం సుగమం కావడంతో పాటు,ఎగుమతి–దిగుమతిదారులకు రవాణా సమయం, లాజిస్టిక్స్ వ్యయం గణనీయంగా తగ్గే అవకాశం ఉంది. గ్లోబల్ సప్లై చైన్‌లో హైదరాబాద్ ఎయిర్‌పోర్టు స్థాయిని ఈ ఒప్పందం మరింత ఉన్నత శిఖరాలకు చేరుస్తుందని, తెలంగాణను గ్లోబల్ మల్టీ–మోడల్ కార్గో హబ్‌గా తీర్చిదిద్దే దిశగా ఇది ఒక కీలక ముందడుగు అని విమానాశ్రయ ప్రతినిధులు స్పష్టం చేశారు.

# రిజర్వాయర్లు ఎండబెడుతున్న కాంగ్రెస్: హరీష్ రావు ధ్వజం

రాష్ట్రంలో గోదావరి నదిలో వరద ప్రవాహం ఉన్నప్పటికీ, కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వల్ల రిజర్వాయర్లు అడుగంటిపోతున్నాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే టి. హరీష్ రావు తీవ్రంగా విమర్శించారు. ప్రాజెక్టుల విషయంలో రాజకీయాలు చేస్తూ రైతుల పంటలను ప్రభుత్వం ఎండగొడుతోందని ఆయన ఆరోపించారు. ఈ మేరకు రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి గారికి లేఖ రాసి, గోదావరి జలాలను తక్షణమే ఎత్తిపోసి రిజర్వాయర్లను నింపాలని డిమాండ్ చేశారు.లేఖలో హరీష్ రావు పేర్కొన్న వివరాల ప్రకారం, ముఖ్యంగా ఎల్లంపల్లి రిజర్వాయర్ వద్ద భారీగా వరద నీరు చేరుతున్నప్పటికీ, మోటార్లను ఆన్ చేసి నీటిని ఎత్తిపోయకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి స్పష్టమైన నిదర్శనమని అన్నారు.దీనివల్ల అన్నపూర్ణ, రంగనాయక సాగర్ వంటి కీలక రిజర్వాయర్లు డెడ్ స్టోరేజీ స్థాయికి చేరుకున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే, 50 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యం ఉన్న భారీ మల్లన్న సాగర్ రిజర్వాయర్‌లో ప్రస్తుతం కేవలం 13 టీఎంసీల నీరు మాత్రమే అందుబాటులో ఉందన్నారు. లోయర్ మానేరు డ్యామ్ (ఎల్.ఎం.డి) లో కూడా కేవలం 11 టీఎంసీలే ఉన్నాయని ఆయన గుర్తు చేశారు.నీటి కొరత రైతుల సాగునీటికే కాకుండా పారిశ్రామిక అవసరాలకు కూడా ఇబ్బందిగా మారిందని హరీష్ రావు తెలిపారు. రంగనాయక సాగర్‌లో నీళ్లు లేకపోవడం వల్ల సిద్దిపేట నర్మెట్టలోని పామాయిల్ ఫ్యాక్టరీ మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని, దీనివల్ల రైతులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారని పేర్కొన్నారు. చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లు కాకుండా, ప్రభుత్వం ఇప్పటికైనా ఎల్ నినో వంటి సాకులను పక్కనపెట్టి తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. తక్షణమే 24 గంటల పాటు అన్ని మోటార్లు నడిపించి మిడ్ మానేరు, మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్, గంధమల్ల, బస్వాపూర్ సహా రాష్ట్రంలోని అన్ని రిజర్వాయర్లను నీటితో నింపాలని కోరారు. రాజకీయాలను పక్కనబెట్టి రైతుల సాగు మరియు ప్రజల తాగునీటి అవసరాలను తీర్చడమే ప్రథమ ప్రాధాన్యతగా భావించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# గంగమ్మ ఒడికి ఖైరతాబాద్ బడా గణేశుడు

భాగ్యనగరంలో వినాయక నిమజ్జన వేడుకలు అత్యంత వైభవంగా సాగుతున్నాయి. ఇందులో భాగంగా చారిత్రక ఖైరతాబాద్ బడా గణేశుడి నిమజ్జనం శుక్రవారం కనులపండువగా, ప్రశాంత వాతావరణంలో ముగిసింది. ఈ ఏడాది 69 అడుగుల భారీ రూపంలో 'పంచముఖ సంకటహర మహాగణపతి'గా భక్తులకు దర్శనమిచ్చిన లంబోదరుడు హుస్సేన్‌సాగర్‌లోని గంగమ్మ ఒడికి చేరాడు. ఎన్టీఆర్ మార్గ్‌లోని క్రేన్ నంబర్ 4 వద్ద ఉత్సవ కమిటీ, అధికారులు సమన్వయంతో మధ్యాహ్నం 2:15 గంటలకు భారీ క్రేన్ల సాయంతో నిమజ్జన ప్రక్రియను శాస్త్రోక్తంగా పూర్తి చేశారు.ఉదయం 9:30 గంటల సమయంలో ఖైరతాబాద్ మండపం నుంచి బడా గణేశుడి శోభాయాత్ర అత్యంత కోలాహలంగా ప్రారంభమైంది. యాత్ర ప్రారంభ వేళ ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ మహాగణపతి ఎదుట ఉత్సాహంగా నృత్యం చేసి భక్తుల్లో జోష్ నింపారు. ఈ శోభాయాత్ర సెన్సేషన్ థియేటర్, రాజ్‌దూత్ చౌరస్తా, టెలిఫోన్ భవన్, ఇక్బాల్ మినార్, తెలంగాణ తల్లి చౌరస్తా మీదుగా ఎన్టీఆర్ మార్గ్ వరకు సాగింది. దారిపొడవునా వేలాది మంది భక్తులు జయజయధ్వానాలు చేస్తూ స్వామివారిని





దర్శించుకున్నారు.ఎన్టీఆర్ మార్గ్ వద్దకు చేరుకున్న అనంతరం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వేదపండితులు బడా గణేశుడికి ప్రత్యేక పూజలు, హారతి నిర్వహించారు. అనంతరం క్రేన్ల సాయంతో సాగర్ జలాల్లోకి గణనాథుడిని దించారు. ఈ మహోత్సవాన్ని వీక్షించేందుకు నగరవాసులు, భక్తులు వేలాదిగా ట్యాంక్‌బండ్ పరిసరాలకు తరలిరావడంతో ఆ ప్రాంతమంతా 'గణపతి బప్పా మోరియా' నినాదాలతో మార్మోగింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా పోలీసులు పటిష్ఠ బందోబస్తు ఏర్పాట్లు చేయడంతో శోభాయాత్ర విజయవంతంగా ముగిసింది.

# బోగస్ ఇన్వాయిస్‌లతో రూ. 32 కోట్ల ఎగవేత.. సూత్రధారి అరెస్ట్

బోగస్ ఇన్వాయిస్‌ల ద్వారా నకిలీ ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ఐటీసీ) క్లెయిమ్ చేస్తున్న ముఠాలపై కేంద్ర వస్తు, సేవల పన్నుల విభాగం (సీజీఎస్టీ) చేపట్టిన నిఘాలో భారీ మోసం వెలుగుచూసింది. కేంద్ర జీఎస్టీ, కస్టమ్స్ జోన్ పరిధిలోని సికింద్రాబాద్ కమిషనరేట్ యాంటీ ఎవేషన్ విభాగం అధికారులు నకిలీ ఇన్వాయిస్‌లతో సుమారు రూ. 32.28 కోట్ల విలువైన ఐటీసీని అక్రమంగా కాజేసిన వ్యవహారాన్ని ఛేదించి, హైదరాబాద్ లోని ముషీరాబాద్‌కు చెందిన ప్రధాన సూత్రధారిని అరెస్ట్ చేశారు.అధికారుల లోతైన దర్యాప్తులో సదరు నిందితుడు టీఎంటీ బార్లు, స్టీల్ పైపులు, ట్యూబుల వ్యాపారంలో ఒక సంస్థను నడుపుతున్నట్లు వెల్లడైంది. అసలు ఉనికిలోనే లేని, ఎటువంటి కార్యకలాపాలు సాగించని బోగస్ సంస్థల నుంచి, అలాగే గతంలో నకిలీ ఇన్వాయిస్‌లు జారీ చేసిన కారణంతో జీఎస్టీ రిజిస్ట్రేషన్ రద్దయిన డొల్ల కంపెనీల నుంచి పెద్ద ఎత్తున ఇన్వాయిస్‌లు సృష్టించి అక్రమంగా ఐటీసీ పొందినట్లు అధికారులు గుర్తించారు. సంబంధిత అధికార యంత్రాంగం క్షేత్రస్థాయిలో నిర్వహించిన తనిఖీల్లో, ఆయా కంపెనీలు చూపించిన వ్యాపార చిరునామాల్లో ఎలాంటి నిజమైన వ్యాపార లావాదేవీలు జరగడం లేదని నిర్ధారణ అయింది.భౌతికంగా ఎటువంటి సరుకును పొందకుండానే కాగితాలపై కేవలం ఇన్వాయిస్‌లను చూపించి ఈ ఐటీసీ మొత్తాన్ని క్లెయిమ్ చేయడమే కాకుండా, తన జీఎస్టీ పన్ను చెల్లింపులను చెల్లించడానికి దానిని వినియోగించుకున్నట్లు తేలింది. ఈ చర్యలన్నీ సెంట్రల్ గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్స్ చట్టం, 2017 నిబంధనలను తీవ్రంగా ఉల్లంఘించడమేనని అధికారులు స్పష్టం చేశారు.దర్యాప్తులో లభించిన తిరుగులేని ఆధారాలు, రికార్డు చేసిన వాంగ్మూలాల ఆధారంగా సీజీఎస్టీ చట్టం 2017లోని సెక్షన్ 69 కింద నిందితుడిని సెప్టెంబర్ 24న అధికారులు అరెస్ట్ చేశారు. అనంతరం నిందితుడిని డ్యూటీ మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరచగా, న్యాయస్థానం అతనికి 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. ఈ అక్రమ లావాదేవీలలో ఇతర వ్యక్తులు లేదా నెట్‌వర్క్‌ల ప్రమేయంపై అధికారులు దర్యాప్తును ముమ్మరంగా కొనసాగిస్తున్నారు.

# రష్యా ఎన్నికల్లో పుతిన్ ప్రభంజనం

ఉక్రెయిన్‌పై సైనిక చర్య ప్రారంభించిన తర్వాత తొలిసారిగా జరిగిన రష్యా పార్లమెంటు దిగువ సభ 'స్టేట్ డూమా' ఎన్నికల్లో అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు చెందిన 'యునైటెడ్ రష్యా' పార్టీ తిరుగులేని ఆధిపత్యాన్ని చాటుకుంది. మొత్తం 450 స్థానాలకు గాను ఏకంగా 349 స్థానాలను కైవసం చేసుకుని చట్టసభలో మూడొంతుల భారీ మెజారిటీని దక్కించుకుంది. అధికార పార్టీ రికార్డు స్థాయిలో 58 శాతం ఓట్లను కొల్లగొట్టింది. మూడు రోజుల పాటు జరిగిన ఈ ఎన్నికల్లో దేశవ్యాప్తంగా దాదాపు 60 శాతం మేర పోలింగ్ నమోదైంది. గత పదేళ్ల కాలంలో పార్లమెంటరీ ఎన్నికల్లో ఇంత భారీ స్థాయిలో ఓటింగ్ నమోదు కావడం ఇదే తొలిసారి. పోలింగ్ శాతాన్ని రికార్డు స్థాయికి చేర్చేందుకు సంప్రదాయ బ్యాలెట్‌తో పాటు పలు కీలక ప్రాంతాల్లో ఆన్‌లైన్ ఓటింగ్ విధానాన్ని కూడా రష్యా ఎన్నికల సంఘం వినియోగించింది. ఈ అఖండ విజయం అంతర్జాతీయ ఒత్తిళ్లు, యుద్ధ పరిణామాల నడుమ తమ ప్రభుత్వ విధానాలకు రష్యా ప్రజలు ఇచ్చిన తిరుగులేని మద్దతుకు స్పష్టమైన నిదర్శనమని అధ్యక్షుడు పుతిన్ ప్రకటించారు.రాజకీయ వ్యూహాల పరంగా ఈ ఎన్నికల్లో బలమైన ప్రతిపక్షం లేకుండా ప్రభుత్వం ముందస్తుగానే పకడ్బందీ చర్యలు చేపట్టింది.



ఉక్రెయిన్ యుద్ధాన్ని బహిరంగంగా వ్యతిరేకిస్తూ శాంతి, స్వేచ్ఛ నినాదంతో రంగంలోకి దిగేందుకు సిద్ధమైన ఏకైక లిబరల్ పార్టీ 'యాబ్లోకో'ను ఎన్నికల నిబంధనల ఉల్లంఘన నెపంతో రష్యా సుప్రీంకోర్టు ద్వారా బరిలో లేకుండా చేశారు.క్రెమ్లిన్‌కు అనుకూలంగా వ్యవహరించే 'సిస్టమిక్ అపోజిషన్' పార్టీలు కేవలం 97 స్థానాలకే పరిమితం కాగా, స్వతంత్రులు 4 స్థానాల్లో గెలుపొందారు. మరోవైపు, 2014లో రష్యాలో విలీనమైన క్రిమియాతో పాటు 2022 యుద్ధం తర్వాత ఆక్రమించుకున్న నాలుగు ఉక్రెయిన్ ప్రావిన్సుల్లోనూ రష్యా పోలింగ్ నిర్వహించింది. ఈ చర్యను ఉక్రెయిన్ తీవ్రంగా ఖండించగా, వాస్తవిక ప్రతిపక్షాలను పోటీ నుంచి తప్పించి బలవంతంగా నిర్వహించిన ఈ ఎన్నికలు ప్రజాస్వామ్య ప్రమాణాలకు విరుద్ధమని పాశ్చాత్య దేశాలు తీవ్ర స్థాయిలో మండిపడ్డాయి.ఎన్నికల ప్రక్రియను అడ్డుకోవడమే లక్ష్యంగా ఉక్రెయిన్ చేపట్టిన భీకర డ్రోన్ దాడులు రష్యా సరిహద్దులను వణికించాయి. పోలింగ్ సమయంలో రష్యా భూభాగంపైకి దూసుకొచ్చిన 1,110 డ్రోన్లను రక్షణ దళాలు కూల్చివేశాయి. ఇందులో కేవలం రాజధాని మాస్కో లక్ష్యంగా వచ్చిన 450 డ్రోన్లను నగరం వెలుపలే గాల్లోనే అడ్డుకున్నట్లు మాస్కో మేయర్ వెల్లడించారు. మాస్కోపై ఇప్పటివరకు జరిగిన అతిపెద్ద దాడిగా నమోదైన ఈ ఘటనలో ఒక చమురు శుద్ధి కర్మాగారంతో పాటు నివాస భవనం దెబ్బతిన్నాయి. ఈ దాడుల వల్ల మాస్కోలో ముగ్గురు పౌరులు మరణించగా, 38 మంది గాయపడ్డారు. ఉక్రెయిన్ జరిపిన మెరుపు దాడుల ధాటికి సరిహద్దు ప్రాంతాల్లోని 75 పోలింగ్ కేంద్రాలు ధ్వంసమవడంతో పాటు ఎన్నికల విధుల్లో ఉన్న ఆరుగురు సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. భద్రతా సంక్షోభం, అంతర్జాతీయ విమర్శల నడుమ ముగిసిన ఈ ఎన్నికల ఫలితాలు రష్యా అంతర్గత రాజకీయాలపై వ్లాదిమిర్ పుతిన్ తిరుగులేని పట్టును మరోమారు ప్రపంచానికి చాటిచెప్పాయి.

# కేంద్ర నిధులు రాబట్టాలి: సీఎం రేవంత్‌తో ఎంపీ కావ్య

వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని పలు కీలక అభివృద్ధి పనులు, కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టులు, నిధుల సాధనపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డితో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య సమావేశమయ్యారు.సచివాలయంలో ముఖ్యమంత్రిని కలిసి ఈ మేరకు సమగ్ర వినతిపత్రాలు సమర్పించారు.కాకతీయ విశ్వవిద్యాలయంలో విద్యా, పరిశోధన, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రధానమంత్రి ఉచ్చతర్ శిక్షా అభియాన్ (పీఎం–ఉషా) పథకం కింద ప్రతిపాదించిన నిధులను త్వరితగతిన విడుదల చేయించేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని ఎంపీ కోరారు. 1.50 లక్షల మందికి పైగా విద్యార్థులు చదువుతున్న ఈ ప్రతిష్ఠాత్మక విశ్వవిద్యాలయ అభివృద్ధికి ఈ నిధులు ఎంతో దోహదపడతాయని వివరించారు.వరంగల్ కోటలోని చారిత్రక పురావస్తు మ్యూజియం అభివృద్ధికి కేంద్ర సాంస్కృతిక శాఖ నుంచి రూ.10 కోట్లు మంజూరు చేయించాలని కోరారు. కొత్త భవనం పనులు పూర్తయినందున, కాకతీయుల నాటి ప్రాచీన కళాఖండాల పరిరక్షణ, భద్రత, ప్రదర్శన వసతుల కల్పనకు సవరించిన మ్యూజియం గ్రాంట్ పథకం (2026--31) కింద నిధులు రాబట్టేలా కేంద్రంతో సమన్వయం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఉమ్మడి వరంగల్ పరిసర ప్రాంతాల యువతకు ఆధునిక సాంకేతిక రంగాలలో శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు వరంగల్‌లో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ , సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూల్ డిజైన్ కేంద్రాలను మంజూరు చేయించాలని కోరారు.



# గణేష్ సురక్ష సంకల్ప్: సీసీ కెమెరాలు, డ్రోన్ల నిఘా నీడలో నిమజ్జనోత్సవాలు

కమిషనరేట్ పరిధిలో వినాయక నిమజ్జనోత్సవాలను అత్యంత ప్రశాంతమైన వాతావరణంలో, సురక్షితంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ 'గణేష్ సురక్ష సంకల్ప్ -- 2026' పేరిట పటిష్ఠమైన కార్యాచరణను అమలు చేస్తోంది. ఈ భారీ బందోబస్తు ఏర్పాట్లను మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి, స్వయంగా సీపీ కార్యాలయ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ నుంచి సమీకృత నిఘా వ్యవస్థ ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. ఉత్సవాలు ముగిసేంత వరకు క్షేత్రస్థాయి పరిస్థితులను ప్రత్యక్షంగా సమీక్షిస్తూ అధికారులకు ఎప్పటికప్పుడు దిశానిర్దేశం చేస్తున్నారు.కమిషనరేట్ వ్యాప్తంగా విస్తృత స్థాయి సాంకేతిక పరిజ్ఞానంతో నిఘా వలయాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా వివిధ చెరువులు, ప్రధాన నిమజ్జన కేంద్రాల వద్ద సుమారు 500 సీసీటీవీ కెమెరాలను అమర్చి ప్రత్యక్ష పర్యవేక్షణ చేస్తున్నారు. అలాగే ప్రధాన రహదారులు, శోభాయాత్ర సాగే మార్గాల్లో ఎల్ అండ్ టీ, నిర్భయ ప్రాజెక్ట్, కమ్యూనిటీ సీసీటీవీ నెట్‌వర్క్‌ల సమన్వయంతో దాదాపు 5,000 సీసీ కెమెరాలను కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానించారు. దీనికి అదనంగా రియల్ టైమ్ నిఘా కోసం 'టీజీక్వెస్ట్' ఆధ్వర్యంలో 3 ప్రత్యేక అత్యాధునిక డ్రోన్లను మోహరించి గగనతలం నుంచి పరిస్థితులను రికార్డు చేస్తున్నారు.భారీగా తరలివచ్చే భక్తుల రద్దీని క్రమబద్ధీకరించడం, మహిళలు, చిన్నారుల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణతో పాటు సాధారణ వాహనాల రాకపోకలకు ఎలాంటి ఆటంకం కలగకుండా ట్రాఫిక్ విభాగం పకడ్బందీ చర్యలు చేపట్టింది. కమిషనరేట్ పరిధిలోని అన్ని విభాగాలు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ నిమజ్జన ప్రక్రియను విజయవంతంగా, ప్రశాంత వాతావరణంలో పూర్తి చేసేలా అధికారులు అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు.



# భారత జీడీపీ జోరు: తొలి త్రైమాసికంలో 7.8 శాతం వృద్ధి

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2026–27) తొలి త్రైమాసికంలో భారత ఆర్థిక వ్యవస్థ బలమైన పురోగతిని కనబరిచింది. దేశ వాస్తవ స్థూల దేశీయోత్పత్తి స్థిర ధరల వద్ద ఏకంగా 7.8 శాతం వార్షిక వృద్ధి రేటును నమోదు చేసింది. గతేడాది 2025–26 తొలి త్రైమాసికంలో జీడీపీ విలువ 75.46 లక్షల కోట్లుగా ఉండగా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అది 81.36 లక్షల కోట్లకు విస్తరించినట్లు కేంద్ర గణాంకాల విభాగం వెల్లడించింది. మరోవైపు మార్కెట్ ధరల ప్రాతిపదికన నామినల్ జీడీపీ విలువ 80.00 లక్షల కోట్ల నుంచి 88.27 లక్షల కోట్లకు చేరి 10.3 శాతం పటిష్ఠ వృద్ధిని కనబరిచింది. దేశీయంగా తయారీ, సేవారంగాల్లో నెలకొన్న స్థిరమైన డిమాండ్ ఆర్థిక రంగానికి ఊతమిచ్చినట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి.ఆర్థిక వ్యవస్థ ఉత్పాదకతను సూచించే స్థూల విలువ జోడింపు లోనూ గణనీయమైన వృద్ధి నమోదైంది. స్థిర ధరల వద్ద రియల్ జీవీఏ గతేడాది నమోదైన రూ.6.21 లక్షల కోట్ల నుంచి రూ.6.82 లక్షల కోట్లకు పెరిగి 8.2 శాతానికి చేరుకుంది. ఇదే సమయంలో నామినల్ జీవీఏ రూ.24 లక్షల కోట్ల నుంచి ?80.53 లక్షల కోట్లకు ఎగబాకి 11.5 శాతం పెరుగుదలను నమోదు చేసింది. ప్రాథమిక, ద్వితీయ, తృతీయ రంగాల్లో చోటుచేసుకున్న సమతుల్య విస్తరణ ఈ రికార్డు వృద్ధికి తోడ్పడింది. ముఖ్యంగా భారీ మౌలిక వసతుల ప్రాజెక్టులు, పారిశ్రామిక రంగానికి ప్రభుత్వం కల్పిస్తున్న ప్రోత్సాహకాలు ఆర్థిక కార్యకలాపాలను వేగవంతం చేశాయి.దేశీయ వినియోగం, పారిశ్రామికోత్పత్తి సూచీలు బలమైన విస్తరణను ప్రతిబింబించాయి. వాణిజ్య వాహనాల విక్రయాలు 18.3 శాతం, త్రీవీలర్ల అమ్మకాలు 29.7 శాతం మేర ఎగబాకడం రవాణా రంగంలో నెలకొన్న జోరుకు అద్దం పడుతోంది. పారిశ్రామికోత్పత్తి సూచీలో క్యాపిటల్ గూడ్స్ విభాగం 15.2 శాతం, ఎలక్ట్రికల్ పరికరాల తయారీ విభాగం 27 శాతం మేర అత్యుత్తమ ప్రగతిని సాధించాయి. మౌలిక రంగానికి కీలకమైన సిమెంట్ ఉత్పత్తి 8.9 శాతం, ఉక్కు వినియోగం 8.3 శాతం, విద్యుత్ ఉత్పత్తి 9.3 శాతం పెరిగాయి.అంతర్జాతీయ వాణిజ్య పరంగా వస్తు సేవల ఎగుమతులు 25.8 శాతం, దిగుమతులు 30.5 శాతం మేర విస్తరించడం ఆర్థిక వ్యవస్థ సమగ్ర బలాన్ని సూచిస్తోంది.

PRGI NO: TGTEL/25/A5514
అర్జున్ సమాచారం
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక

సినిమా
CINEMA




# నెగెటివ్ టాక్‌ను దాటేసిన 'ది ప్యారడైజ్'.. నాని కెరీర్‌లోనే బిగ్గెస్ట్ ఓపెనింగ్!

నేచురల్ స్టార్ నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో తెరకెక్కిన 'ది ప్యారడైజ్' ఎట్టకేలకు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. 'దసరా' తర్వాత వీరిద్దరి కలయికలో వచ్చిన ఈ సినిమా సెప్టెంబర్ 24న ప్రపంచవ్యాప్తంగా విడుదలైంది. కయాదు లోహర్ హీరోయిన్‌గా నటించిన ఈ చిత్రంలో నాని పూర్తిగా కొత్త తరహా పాత్రలో కనిపించారు. విడుదలకు ముందు భారీ అంచనాలు నెలకొన్న ఈ సినిమాకు తొలి రోజు మిశ్రమ స్పందనలు వచ్చినప్పటికీ.. బాక్సాఫీస్ దగ్గర మాత్రం ఓపెనింగ్ వసూళ్లు గట్టిగానే నమోదైనట్లు ట్రేడ్ వర్గాల గణాంకాలు చెబుతున్నాయి. సెప్టెంబర్ 23న నిర్వహించిన ప్రత్యేక ప్రీమియర్ షోలతో పాటు సెప్టెంబర్ 24న జరిగిన రెగ్యులర్ షోల కలెక్షన్లను కలిపి చూస్తే 'ది ప్యారడైజ్' నాని కెరీర్‌లోనే అత్యధిక తొలి రోజు వసూళ్లు సాధించిన సినిమాగా నిలిచినట్లు సమాచారం. ముఖ్యంగా ఏ సర్టిఫికేట్ ఉన్నప్పటికీ ప్రేక్షకుల నుంచి వచ్చిన స్పందన, భారీ స్థాయిలో జరిగిన అడ్వాన్స్ బుకింగ్స్ సినిమాకు మంచి ప్రారంభాన్ని అందించాయి. ట్రేడ్ వర్గాల నివేదికల ప్రకారం.. తొలి రోజు భారతీయ బాక్సాఫీస్ వద్ద 'ది ప్యారడైజ్' సుమారు రూ. 34.51 కోట్ల నెట్ వసూళు సాధించినట్లు తెలుస్తోంది. దేశవ్యాప్తంగా దాదాపు 9,574 షోలు ప్రదర్శించగా, సగటు ఆక్యుపెన్సీ 47 శాతానికి పైగా నమోదైనట్లు గణాంకాలు సూచిస్తున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో సినిమా వసూళ్లు ప్రధానంగా ఉండగా, హిందీ మార్కెట్‌లోనూ చెప్పుకోదగ్గ స్పందన వచ్చినట్లు సమాచారం. మరోవైపు కొన్ని ప్రాంతాల్లో ఉదయం షోలతో పోలిస్తే రోజంతా ఆక్యుపెన్సీలో మార్పులు కనిపించినప్పటికీ.. మొత్తంగా సినిమాకు మంచి స్థాయిలో ప్రేక్షకులు వచ్చినట్లు ట్రేడ్ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ముఖ్యంగా నాని మార్కెట్‌తో పాటు 'దసరా' దర్శకుడు శ్రీకాంత్ ఓదెలపై ఉన్న అంచనాలు కూడా తొలి రోజు వసూళ్లకు కారణంగా నిలిచినట్లు పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి.





# మూడు వారాలకే ఓటీటీలోకి అల్లరి నరేష్ మూవీ.. ఏకంగా నాలుగు భాషల్లో స్ట్రీమింగ్

కామెడీ సినిమాలతో ప్రేక్షకులను అలరించిన అల్లరి నరేష్ మరోసారి వినోదాత్మక కథతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. ఆయన నటించిన తాజా చిత్రం 'రంభ ఊర్వశి మేనక'. చంద్ర మోహన్ చింతాడ దర్శకత్వం వహించిన ఈ సినిమాను రాజేష్ దండా, ప్రసాద్ నిమ్మకాయల సంయుక్తంగా నిర్మించారు. సెప్టెంబర్ 4న థియేటర్లలో విడుదలైన ఈ సినిమా ఇప్పుడు ఓటీటీ ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమైంది. థియేటర్లలో విడుదలైన మూడు వారాల తర్వాత 'రంభ ఊర్వశి మేనక' ఓటీటీ బాట పట్టింది. తాజాగా ఈ సినిమా అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్‌కు అందుబాటులోకి వచ్చింది. తెలుగుతో పాటు తమిళం, కన్నడ, మలయాళ భాషల్లోనూ సినిమాను వీక్షించే అవకాశం కల్పించారు. దీంతో థియేటర్లలో సినిమా చూడలేకపోయిన ప్రేక్షకులు ఇప్పుడు ఇంటి నుంచే ఈ చిత్రాన్ని చూసే అవకాశం లభించింది. 'రంభ ఊర్వశి మేనక'ను సామాజిక అంశాలను ఫాంటసీ అంశాలతో మేళవించి తెరకెక్కించిన చిత్రంగా మేకర్స్ రూపొందించారు. అల్లరి నరేష్‌కు కామెడీ టైమింగ్‌తో పాటు విభిన్నమైన కథలను ఎంచుకునే నటుడిగా మంచి గుర్తింపు ఉంది. ఈ నేపథ్యంలో ఈ సినిమాలోనూ వినోదంతో పాటు ఫాంటసీ అంశాలను కలిపి ప్రేక్షకులను ఆకట్టుకునే ప్రయత్నం చేశారు. అయితే థియేటర్లలో విడుదలైన సమయంలో ఈ సినిమాకు ఆశించిన స్థాయిలో స్పందన లభించలేదని సినీ వర్గాల్లో చర్చ జరిగింది. బాక్సాఫీస్ వద్ద సినిమా పెద్దగా ప్రభావం చూపించలేకపోయింది. ముఖ్యంగా అల్లరి నరేష్ నుంచి కామెడీ ప్రధానంగా ఉండే సినిమా వస్తుందని భావించిన ప్రేక్షకులకు సినిమా కథనం, ఫాంటసీ అంశాలు ఏ మేరకు కనెక్ట్ అయ్యాయన్నది మిశ్రమంగా మారింది.

# సాయి ధరమ్ తేజ్‌పై ట్రోలింగ్.. ఆధారాలతో క్లారిటీ ఇచ్చిన మెగా హీరో


। మెగా హీరో సాయి ధరమ్ తేజ్ ఐదేళ్ల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదం నుంచి కోలుకున్న సందర్భాన్ని గుర్తుచేసుకుంటూ చేసిన భావోద్వేగ పోస్ట్ సోషల్ మీడియాలో చర్చకు దారితీసింది. 2021 సెప్టెంబర్‌లో హైదరాబాద్‌లోని దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జి సమీపంలో స్పోర్ట్స్ బైక్‌పై వెళ్తుండగా తేజ్ ప్రమాదానికి గురయ్యారు. ఆ సమయంలో హెల్మెట్ ధరించి ఉండటంతో ప్రాణాపాయం తప్పిందని ఆయన పలుమార్లు చెప్పిన విషయం తెలిసిందే. ప్రమాదం తర్వాత సుదీర్ఘ విరామం తీసుకున్న సాయి ధరమ్ తేజ్ క్రమంగా కోలుకుని తిరిగి సినిమాల్లో నటిస్తున్నారు.





# దేశంలోనే సంపన్న నటుడు

బాలీవుడ్ బాద్షా షారుఖ్‌ఖాన్ దేశంలోనే అత్యంత ధనిక నటుడిగా నిలిచారు. గత ఏడాదితో పోల్చితే ఆయన సంపద దాదాపు 2,490కోట్లు తగ్గినప్పటికీ..సంపన్న నటుడిగా ఆయన స్థానంలో మాత్రం ఎలాంటి మార్పు రాలేదు. హురున్ ఇండియా రిచ్‌లిస్ట్ ప్రకారం షారుఖ్‌ఖాన్ ప్రస్తుత సంపద 10వేల కోట్లుగా అంచనా వేశారు. సినిమాలతో పాటు వివిధ వ్యాపారాల్లో పెట్టుబడుల ద్వారా షారుఖ్‌కాన్ భారీ మొత్తంలో ఆర్జిస్తున్నట్లు హురున్ ఇండియా సంస్థ పేర్కొంది. రెడ్ చిల్లీస్ ఎంటర్‌టైన్‌మెంట్ ద్వారా సినీ నిర్మాణంతో పాటు ఐపీఎల్ ఫ్రాంఛైజీ కోల్‌కతా నైట్ రైడర్స్ ద్వారా వస్తున్న లాభాలు ఆయన ఆర్థిక వ్యవహారాల్లో కీలక పాత్ర పోషిస్తున్నాయి. షారుఖ్‌ఖాన్ తర్వాత అమితాబ్ బచ్చన్ 4వేల కోట్లతో రెండో స్థానంలో ఉన్నారు.



# విభిన్న మతాల నేపథ్యంలో..

శర్వానంద్ నటిస్తున్న వినోదాత్మక కుటుంబ కథా చిత్రం 'జార్జ్‌క్రిష్'. శ్రీనువైట్ల దర్శకత్వంలో రామబ్రహ్మం సుంకర నిర్మిస్తున్నారు. మానస వారణాసి కథానాయిక. ప్రస్తుతం హైదరాబాద్‌లో చిత్రీకరణ జరుగుతున్నది. గురువారం దర్శకుడు శ్రీను వైట్ల పుట్టిన రోజు సందర్భంగా ఫస్ట్‌లుక్‌పోస్టర్‌ను విడుదల చేశారు. ఇందులో శర్వానంద్ రెండు విభిన్న మతాలకు చెందిన గెటప్స్‌లో కనిపించారు. క్రిస్టియన్ జార్జ్, హిందువు క్రిష్ పాత్రల్లో శర్వానంద్ ఆకట్టుకున్నారు. ఈ రెండు పాత్రల చుట్టూ ఉన్న విభిన్న పరిస్థితులు ఏమిటన్నది ఆసక్తిని రేకెత్తిస్తున్నది. ప్రేక్షకుల్ని కడుపుబ్బా నవ్వించడమే లక్ష్యంగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నామని మేకర్స్ తెలిపారు. జనవరి 14న ఈ సినిమా విడుదల కానుంది. ఈ చిత్రానికి సంగీతం: అనూప్‌రూబెన్స్, దర్శకత్వం: శ్రీను వైట్ల.



# అంగన్వాడీ చిన్నారులకు పీసీఆర్ ఫౌండేషన్ అండ

కిష్టాపూర్ అంగన్వాడీ కేంద్రంలో అక్షరాభ్యాస కార్యక్రమం



**జన్నారం ప్రతినిధి: అర్జున్ సమాచారం సెప్టెంబర్25:**

జన్నారం: మండలంలోని కిష్టాపూర్ అంగన్వాడీ కేంద్రంలో అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పీసీఆర్ (పూర్ణచంద్రరావు) ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంగన్వాడీ చిన్నారుల విద్యాభ్యాసానికి ఉపయోగపడేలా 50 పలకలను అంగన్వాడీ టీచర్ స్వరూప గారికి అందజేశారు. చిన్నారుల్లో విద్యపై ఆసక్తిని పెంపొందించడంతో పాటు, వారి ప్రాథమిక విద్యకు అవసరమైన సామగ్రిని అందించేందుకు పీసీఆర్ ఫౌండేషన్ ముందుకు రావడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కిష్టాపూర్ సర్పంచ్ వాసాల నరేష్ గారు, పీసీఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ముడుగు ప్రవీణ్ గారు, ఫౌండేషన్ సభ్యులు నోముల రాజ్ కుమార్, కొత్త శ్రీనివాస్, కానగంటి దేవయ్య, సాయి కిరణ్, ఇప్ప మహేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే అంగన్వాడీ సూపర్‌వైజర్ పి. వాణి గారు, ప్రాశాలా ఉపాధ్యాయులు సుధాకర్ నాయక్ గారు, కిష్టాపూర్ గ్రామ పరిధిలోని అంగన్వాడీ టీచర్లు స్వరూప గారు, వనిత గారు, యశోద గారు పాల్గొన్నారు. చిన్నారుల విద్యాభివృద్ధికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తూ పీసీఆర్ ఫౌండేషన్ చేస్తున్న సేవలను ఈ సందర్భంగా పలువురు అభినందించారు.

# సఖి కేంద్రం సేవలు మరింత సమర్ధవంతంగా అందించాలి

### జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి యశ్వంత్ సింగ్



**కరీంనగర్:అర్జున్ సమాచారం ప్రతినిధి సెప్టెంబర్ 25.**

మహిళలకు రక్షణ, న్యాయ సహాయం, కౌన్సెలింగ్‌తో పాటు అవసరమైన సేవలను అందిస్తున్న సఖి వన్‌స్టాప్ సెంటర్ సేవలను మరింత సమర్ధవంతంగా అందించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి యశ్వంత్ సింగ్ సూచించారు. శుక్రవారం ప్యానల్ అడ్వకేట్లతో కలిసి కరీంనగర్ సఖి వన్‌స్టాప్ సెంటర్‌ను సందర్శించిన ఆయన, కేంద్రంలో నమోదవుతున్న కేసులు, బాధితులకు అందుతున్న న్యాయ సహాయం, కౌన్సెలింగ్, వైద్య సహాయం, తాత్కాలిక ఆశ్రయం తదితర సేవలను అడిగి తెలుసుకున్నారు. రిజిస్టర్లు, కేసు ఫైళు, రికార్డులను పరిశీలించి, కేసుల పురోగతిపై సమీక్షించారు. షెల్టర్ రూమ్, కౌన్సెలింగ్ గదులు, పరిసరాలను పరిశీలించి పరిశుభ్రతతో పాటు బాధితులకు సురక్షితమైన, గౌరవప్రదమైన వాతావరణం కల్పించాలని సూచించారు. ప్రొటెక్షన్ ఆఫీసర్, సఖి కేంద్రం ద్వారా దాఖలయ్యే గృహహింస కేసులను క్రమం తప్పకుండా సమీక్షిస్తూ బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని, సంబంధిత శాఖలు, లీగల్ కౌన్సిల్, సఖి సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. బాధితుల గోప్యతను కాపాడుతూ వారి హక్కులు, అందుబాటులో ఉన్న న్యాయ పరిహారాలపై అవగాహన కల్పించాలని సూచించారు. న్యాయ సహాయం అవసరమైన బాధితులు జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మహేష్ తణుకు, ప్యానల్ అడ్వకేట్లు ఏ. కిరణ్ కుమార్, పెరుక రంగయ్య, సి.హెచ్. చంద్రప్రకాష్ రెడ్డి, సఖి సెంటర్ అడ్మినిస్ట్రేటర్ దామెర లక్ష్మి, లీగల్ కౌన్సిలర్ ఎన్. సంధ్యారాణి, సోషల్ కౌన్సిలర్ రేణుక, కేస్ వర్కర్ పద్మ, సిబ్బంది పాల్గొన్నారు.

# జగిత్యాల: వినాయక నిమజ్జన వేడుకల్లో విషాదం.. డ్యాన్స్ చేస్తూ యువకుడు మృతి.

**జగిత్యాల ప్రతినిధి :: అర్జున్ సమాచారం సెప్టెంబర్ 25::**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని తులసి నగర్‌లో వినాయక నిమజ్జన వేడుకల్లో విషాదం చోటుచేసుకుంది. బ్యాండ్ సౌండ్స్‌కు మిత్రులతో కలిసి ఇంటి ముందు డ్యాన్స్ చేస్తున్న తోపారపు జయంత్ (24) ఒక్కసారిగా కుప్పకూలాడు. వెంటనే స్పందించిన పోలీస్ సిబ్బంది ఘటనాస్థలంలోనే జయంత్‌కు సీపీఆర్ చేశారు. 108 అంబులెన్స్ స్పందించకపోవడంతో పోలీస్ వాహనంలో ఆసుపత్రికి తరలించారు. అయితే, అప్పటికే జయంత్ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. యువకుడి మృతితో తులసి నగర్‌లో విషాదఛాయలు అలుముకున్నాయి.

# వైద్యరంగంలో దేశానికే ఎయిమ్స్ మార్గదర్శి: కేంద్ర మంత్రి అనుప్రియ పటేల్

**న్యూఢిల్లీ,**

దేశంలో వైద్య విద్యను పునర్నిర్వచించడంలో, అరుదైన పరిశోధనలు చేపట్టడంలో మరియు నిరుపేదలకు అత్యాధునిక వైద్య సేవలు అందించడంలో అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ ఏడు దశాబ్దాలుగా తిరుగులేని విశ్వసనీయతను సంపాదించుకుందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి అనుప్రియ పటేల్ కొనియాడారు. న్యూఢిల్లీలోని ఎయిమ్స్ 71వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. 1956లో ఏర్పాటైన నాటి నుంచి ఎయిమ్స్ వైద్య రంగంలో విశిష్ట స్థానాన్ని నిలుపుకుంటూ వస్తోందని, ఈ ఘనమైన వారసత్వం సంస్థపై భవిష్యత్తు కోసం మరింత బాధ్యతను మోపుతోందని ఆమె పేర్కొన్నారు. దేశంలోని అన్ని వైద్య విద్యా సంస్థలకు ఎయిమ్స్ ఢిల్లీ అత్యున్నత మార్గదర్శిగా నిలవాలని పిలుపునిచ్చారు.

# తోటమాలి కార్మికులను ఇతర పనులకు వినియోగించొద్దు

### టెండర్ లేని పనులకు వాడుకునే విధానాన్ని నిలిపివేయాలి: ఐఎఫ్‌టీయూ

**అర్జున్ సమాచారం. సెప్టెంబర్ 25. రామగిరి డెస్క్.**



ఆర్‌జీ–2 డివిజన్‌లో తోటమాలి కాంట్రాక్ట్ కార్మికులను టెండర్ పరిధిలో లేని ఇతర పనులకు వినియోగించే విధానాన్ని వెంటనే నిలిపివేయాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టీయూ) డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం ఆర్‌జీ–2 జీఎం తాళ్లపల్లి లక్ష్మీపతిగౌడ్‌కు యూనియన్ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ.వెంకన్న, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.అశోక్ మాట్లాడుతూ.. ఆర్‌జీ–2లో తోటమాలి పనులకు సంబంధించిన టెండర్ పిలవకుండానే మాస్టర్ బేస్‌లో కార్మికులను పనిలోకి తీసుకున్నారని ఆరోపించారు. తోటమాలి కార్మికులను పార్కులు, గార్డెన్ల నిర్వహణకు మాత్రమే వినియోగించాల్సి ఉండగా, ఇతర ప్రాంతాల్లో చెట్లు నాటించడం, నర్సరీలో చెట్లు మోయించడం, కలుపు మొక్కలు తొలగించడం, పాత తొమ్మిదో ఇంక్లైన్ మ్యాగజైన్ వద్ద చెట్లు నాటించడం, 7 ఎల్పీ వద్దకు కార్మికులను పంపించడం వంటి పనులకు వినియోగిస్తున్నారని తెలిపారు. టెండర్‌లో ఏ పని కోసం కార్మికులను తీసుకున్నారో ఆ పనికే వారిని పరిమితం చేయాలని కోరారు. ప్రస్తుతం తోటమాలి కార్మికులు చేస్తున్న ఇతర పనులకు సంబంధించి టెండర్లు పిలిచారా? పిలిస్తే ఆ పనులకు సంబంధించిన కార్మికులు ఎక్కడ ఉన్నారు? వారు ఏ పనులు చేస్తున్నారు? అనే విషయాలపై అధికారులు పరిశీలన చేయాలని డిమాండ్ చేశారు. పార్కులు, గార్డెన్ల నిర్వహణ సక్రమంగా జరుగుతుందా లేదా అనే విషయాన్ని అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని, తోటమాలి కార్మికులను ఇతర పనులకు పంపకుండా పార్కుల నిర్వహణకే వినియోగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. తోటమాలి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించకపోతే దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఐఎఫ్‌టీయూ నాయకులు హెచ్చరించారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఐఎఫ్‌టీయూ నాయకులు డి.బుచ్చమ్మ, ఎం.రమా, ఎం.దుర్గయ్య, సీహెచ్.శంకర్, ఎం.మల్లికార్జున్, పి.సుగుణ, వినోద, ఎం.లక్ష్మి, రాజేశ్వరి, కవిత, మంజుల, ఐలయ్య, సరూప, లింగయ్య, ఆర్.లక్ష్మి, భవాని, కే.లావణ్య, ఎన్.లక్ష్మి, కోమల తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలి. -జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అర్జున్ సమాచారం. సెప్టెంబర్ 25. (స్టాఫ్ రిపోర్టర్)**

**మంచిర్యాల జిల్లా.**

మంచిర్యాల జిల్లా:సెప్టెంబర్ 25, 2026: మున్సిపల్ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలో మున్సిపల్ కమిషనర్ రమేష్ తో కలిసి అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాలిటీల అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని ఈ క్రమంలో మున్సిపల్ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. అంతర్గత రహదారులు, మురుగు కాలువలు, ఇతర అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతిరోజు తడి చెత్త, పొడి చెత్త లను సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించాలని, నీటి నిల్వలు లేకుండా నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. బెల్లంపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ మనోజ్ తో కలిసి బెల్లంపల్లి నియోజకవర్గ పరిధిలోని మండలాల తహసిల్దార్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో మ్యాపింగ్ కాని, అనమలిస్ జాబితాలో గల ఓటర్లకు నోటీసులు జారీ చేసి హియరింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. భూ సమస్యల పరిష్కారం లో భాగంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీ సర్వే





ప్రక్రియలో గ్రామ నక్షాలు, వివిధ రకాల భూముల గుర్తింపు ప్రక్రియ వేగవంతం చేయాలని తెలిపారు. సాదా బైనమా, భూభారతి, రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను రికార్డులతో సరిచూసి క్షేత్రస్థాయిలో పరిశీలించి నిబంధనల ప్రకారం త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన 22 ఎ ప్రక్రియను జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. అనంతరం కాసిపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహిస్తున్న ఎస్ ఐ ఆర్ 2026 హియరింగ్ ప్రక్రియ నిర్వహణ తీరును పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వార్డులు, మందుల నిల్వలు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. సీజనల్ వ్యాధులకు సంబంధించి ఆసుపత్రికి వచ్చే ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించాలని, అంటు వ్యాధులు ప్రబలకుండా పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలని తెలిపారు. ఆసుపత్రి పరిసరాలలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటిస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి రీ సర్వే, భూభారతి, రెవెన్యూ సదస్సుల దరఖాస్తుల పరిష్కారం అంశాలపై సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా కేంద్రంలోని హమాలివాడ ప్రాంతంలో వానర సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీ భక్తాంజనేయ సాయి గణేష్ మండలి ద్వారా ఏర్పాటుచేసిన వినాయకుని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అవగాహన పెంచుకుందాం.. ఐక్యంగా ముందుకు సాగుదాం

### కార్మికులకు అన్యాయం జరిగితే ఊరుకునేది లేదు: పుట్ట మధుకర్, మిరియాల రాజిరెడ్డి

**అర్జున్ సమాచారం. సెప్టెంబర్ 25. రామగిరి డెస్క్.**

కార్మిక చట్టాలపై మరింత అవగాహన పెంచుకుని, కార్మికుల సంక్షేమం కోసం ఐక్యంగా నిరంతరం కృషి చేయడం ద్వారా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘాన్ని (టీబీజీకేఎస్) మరింత బలోపేతం చేయాలని మంథని మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి మాజీ జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్, టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం సెంటినరీ కాలనీలోని సాయిరాం గార్డెన్‌లో ఆర్జీ–3 ఏపీ డివిజన్ టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు నాగెల్లి సాంబయ్య ఆధ్వర్యంలో సెంట్రల్, డివిజన్ కమిటీల ముఖ్య నాయకులకు కార్మికుల సమస్యలు, హక్కులు, సంక్షేమం, కొత్త లేబర్ కోడ్‌లపై అవగాహన కల్పించేందుకు వర్క్‌షాప్ నిర్వహించారు. కార్యక్రమానికి సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ నూనె కొమరయ్య, అధికార ప్రతినిధి పర్లపల్లి రవి, డిప్యూటీ జనరల్ సెక్రటరీ పింగిలి సంపత్‌రెడ్డి అతిథులుగా హాజరయ్యారు. సింగరేణి మాజీ పర్సనల్ అధికారి ముప్పిడి రవీందర్‌రెడ్డి కార్మిక చట్టాలు, సంక్షేమ కార్యక్రమాలు తదితర అంశాలపై నాయకులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా పుట్ట మధుకర్, మిరియాల రాజిరెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వాలు కానీ, గుర్తింపు పొందిన కార్మిక సంఘాలు కానీ కార్మికులకు అన్యాయం చేయాలని చూస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ ఊరుకునేది లేదన్నారు. కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా సంఘాలు కార్మికులను మోసం చేశాయని వారు విమర్శించారు. సింగరేణి సంస్థకు రావాల్సిన విద్యుత్ బకాయిలు రూ.52 వేల కోట్లకు పైగా పేరుకుపోయాయని వారు ఆరోపించారు. ఈ అంశంపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ, సింగరేణిని పరిరక్షించేందుకు కార్మికుల పక్షాన పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం సింగరేణిని ఆర్థిక వనరుగా ఉపయోగించుకుంటూ సంస్థ నిధులను ఇతర కార్యక్రమాలకు ఖర్చు చేస్తోందని వారు విమర్శించారు. ఎన్నికల సమయంలో నెలకు మూడు మెడికల్ బోర్డులు నిర్వహిస్తామని హామీ ఇచ్చినా, మూడేళ్లలో 300 మందిని కూడా అన్ఫిట్ చేయలేకపోయారని వారు



ఆరోపించారు. డివిజన్‌లో కార్మికుల చిన్నచిన్న సమస్యలు కూడా పరిష్కారం కావడం లేదని, కార్మిక వాడల్లో రోడ్లు, డ్రైనేజీల పరిస్థితి సరిగా లేదని పేర్కొన్నారు. 150 మాస్టర్ లేకపోతే డిస్మిస్ చేయడం ద్వారా కార్మికులకు అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ ద్వారా 16 వేల మందికి పైగా సీనియర్ కార్మికులకు మెడికల్ అన్ఫిట్ చేసి వారి పిల్లలకు ఉద్యోగాలు కల్పించినట్లు పుట్ట మధుకర్, మిరియాల రాజిరెడ్డి పేర్కొన్నారు. కార్మికులు అడగకపోయినా ఒక శాతం విద్యుత్ చార్జీల రికవరీని పూర్తిగా రద్దు చేసి ఏసీ సౌకర్యం కల్పించిన ఘనత టీబీజీకేఎస్‌కే దక్కుతుందని వారు పేర్కొన్నారు. అనేక అండర్‌గ్రౌండ్ గనులు, ఓపెన్‌కాస్ట్ గనులను ప్రారంభించడంతో పాటు ఉన్న గనుల విస్తరణకు అనుమతులు తీసుకువచ్చినట్లు తెలిపారు. కార్మికుల తల్లిదండ్రులకు కార్పొరేట్ వైద్య సేవలు అందించడంతో పాటు ఆర్థిక సహాయం అందించినట్లు వివరించారు. ప్రస్తుత గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల కాలపరిమితి ముగిసిన నేపథ్యంలో కార్మిక నాయకత్వం మరింత ఐక్యంగా, చైతన్యంగా సమస్యలపై పోరాటం చేయాలని వారు పిలుపునిచ్చారు. కార్మికులకు జరుగుతున్న అన్యాయాలను వివరిస్తూ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ నిరంతర పోరాటం కొనసాగించాలని, కార్మిక సమస్యలపై రాజీలేని పోరాటానికి తమ నాయకత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఆర్జీ–3లో టీబీజీకేఎస్‌ను బలోపేతం చేసేందుకు కార్మికులు, కార్యకర్తలను సమీకరించి చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలని నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రామగిరి మండల శాఖ అధ్యక్షుడు శంకేష్ రవీందర్, కమాన్‌పూర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ, రామగిరి మాజీ జెడ్పీటీసీ సభ్యులు శారదకుమార్, పట్టణ అధ్యక్షుడు కాపురబోయిన భాస్కర్‌తో పాటు సెంట్రల్ కమిటీ, డివిజన్ కమిటీ నాయకులు, ఓసీ–1, ఓసీ–2, ఏఎల్‌పీ, సీహెచ్‌పీ, ఎస్అండ్‌పీసీ పిట్ సెక్రటరీలు, అసిస్టెంట్ పిట్ సెక్రటరీలు, సోషల్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by LINGAM RAJAIAH, and Printed at Vijaya Lakshmi Printing Press , H.No.12-180, Gouthaminagar,Mancheria, Mancherial Telangana-504208, and Published at H.No.12-180, Gouthaminagar,Mancheria,Mancherial Telangana-504208. Editor: LINGAM RAJAIAH. PRGI. No. TGTEL/25/A5314, lingamrajaiahmncl@gmail.com,8121319896.